సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | గురువారం 30 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 363/ పేజీలు : 8 / వెల : రూ.5/-


ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ మాస్టర్ ప్లాన్..

### తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎమ్మెల్సీ
# ఎన్నికల నగారా..

### తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది

- తెలంగాణలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తెలంగాణ ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది
- రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఫలితాలు ప్రకటించనున్న ఎన్నికల సంఘం
- ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు
- ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది
- ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది




**తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తెలంగాణ ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఫలితాలు ప్రకటించనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.**

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న

2

### జగన్ హయాంలో విద్యావ్యవస్థ..
# విధ్వంసం..!!

**జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడింది**

**అమరావతి:** జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్.. ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు.. వైకాపా పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో

- పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు
- విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదు..
- 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు
- వైకాపా పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడి
- అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత
- అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు..
- ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయి
- ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది
- రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొంది
- విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను
- గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నాం
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

2 లో



### పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణకు
# పవన్‌కల్యాణ్ ఆదేశం

**అడవుల్లో భూకబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి**

- ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలి
- అటవీ భూముల ఆక్రమణలు, అడవుల ధ్వంసంపై విచారణ చేపట్టాలి
- రికార్డుల తారుమారులో ఎవరి పాత్ర ఉంది?
- లబ్ది పొందిందెవరో తేల్చాలి.. దీనిపై చట్టపరంగా ముందుకెళ్లాలి
- సత్వరమే ప్రాథమిక నివేదిక అందించాలని పీసీసీఎఫ్‌ను పవన్ ఆదేశం

**వైకాపా నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు.** ..2వ పేజీలో



**అమరావతి:** వైకాపా నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పెద్దిరెడ్డిపై చిత్తూరు జిల్లా మంగళంపేట సమీపంలోని అడవుల్లో భూకబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్)ను పవన్ ఆదేశించారు. అటవీ భూముల ఆక్రమణలు, అడవుల ధ్వంసంపై విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. రికార్డుల తారుమారులో ఎవరి పాత్ర

### జనవరి 30 నుంచి ఏపీలో...
# వాట్సప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభం

**అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది**

- జనవరి 30 (రేపటి) నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి..
- మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయి
- ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది
- భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు
- ప్రభుత్వ సమాచారం చేరవేత...వినతుల స్వీకరణ, పరిష్కారం..
- ప్రభుత్వ పథకాల సమాచారం...పర్యాటక ప్రదేశాల సమాచారం..
- విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు

**ప్రభుత్వ సమాచారం చేరవేత...** ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు "1. భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. 2. మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. 3. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. 4. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. 5. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి" లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు.

**వినతుల స్వీకరణ, పరిష్కారం..** ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.


**ప్రభుత్వ పథకాల సమాచారం...** ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు.

**పర్యాటక ప్రదేశాల సమాచారం..** రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు.

**విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపు..** విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.

**అమరావతి:** దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. జనవరి 30 (రేపటి) నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ఈ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గురువారం అధికారికంగా ప్రారంభించనున్నారు.

**దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది.**



# తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా..

**(మొదటిపేజి తరువాయి)** స్క్రూటినీ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీగా ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. కాగా, ఖాళీ కానున్న ఈ మూడు స్థానాలకు ప్రస్తుతం జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి




వస్తే రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదలైన తక్షణమే ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది.

## అర్ధరాత్రి గర్భవతిని, ఇద్దరు పిల్లలను
## ఇంటి నుంచి గెంటేసిన భర్త.. !

**పెళ్లి జరిగినప్పటి నుంచి తన భర్త తనను తీవ్ర వేధింపులకు గురి చేసినట్లు బాధితురాలు పోలీసుల ముందు గోడు వెళ్ళబోసుకుంది. మొదటిసారి ఆడపిల్లకు జన్మనిచ్చిన సమయంలో కూడా అదనపు కట్నం తేవాలని భర్త, అత్తామామ తనను చిత్రహింసలు పెట్టారని బోరున విలపించింది. ఈ ఘటన హైదరాబాద్‌లో వెలుగు చూసింది.**

ప్రపంచం టెక్నాలజీ పరంగా ఎంత ముందుకు వెళ్తున్నా.. కొందరికి ఇప్పటికీ ఆడవాళ్లను తక్కువ చూపు చేసే బుద్ధి మాత్రం పోవడం లేదు. మనకు జన్మనిచ్చేది ఓ తల్లి.. పెళ్లి



చేసుకునేది కూడా ఓ ఆడది.. కానీ, పుట్టే బిడ్డ మాత్రం ఆడపిల్ల కాకూడదని ఆలోచించే ప్రబుద్ధులు ఎందరో మన చుట్టూనే ఉన్నారు. ఇక్కడ కూడా ఓ మూరు?డు.. తనకు పుట్టబోయే బిడ్డ ఆడపిల్ల అవుతుందేమోనని అనుమానంతో బరితెగించాడు. అర్ధరాత్రి నిండు గర్భవతి అని కూడా చూడకుండా భార్యను బయటికి గెంటేశాడు. భార్యతోపాటు ఇద్దరు పసి పిల్లలను వీధి పాలు చేశాడు ఈ హృదయ విదారక సంఘటన మన హైదరాబాద్ మహా నగరంలోనే చోటు చేసుకుంది. హైదరాబాద్ నగరంలోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్బర్ ఖాన్ అనే ఓ వ్యక్తి తన భార్య హుమేరా బేగం తనకు వద్దంటూ ఇంటి నుంచి గెంటేశాడు. దీనికి గల కారణం ఏంటో తెలిస్తే మీరు కూడా ఆ ప్రబుద్ధుడిని క్షమించరు. తనకు ఆడపిల్ల పుడుతుందని కట్టుకున్న భార్యను అందులోనూ గర్భవతిని అర్ధరాత్రి వేళ కనికరం అనేదే లేకుండా పుట్టింటికి పంపించేశాడు. ఆమెతో పాటు తన ఇద్దరు పిల్లలను కూడా గెంటేసిన కసాయి భర్త ప్రవర్తనకు ఇరుగుపొరుగు వారు సైతం దుమ్మెత్తి పోస్తున్నారు. అత్తామామ కూడా కొడుకుకే వత్తాసు పలకడం, కోడలిని ఇంటి నుంచి గెంటివేస్తున్నా అడ్డుకోకపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది హుమేరా బేగం. తన పెళ్లి సమయంలో సారెగా పెట్టిన సామాన్లను సైతం అత్తవారింటికి పంపించి వేశారు. దీంతో ఆ నిండు చూలాలు దిక్కు తోచనిస్థితిలో రోడ్డు పాలై అష్టకష్టాలు పడుతోంది. దీంతో ఎలాగైనా తనను ఆదుకోవాలని, ఈ సమస్య నుంచి గట్టెక్కించాలని బాధితురాలు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పెళ్లి జరిగినప్పటి నుంచి తన భర్త తనను తీవ్ర వేధింపులకు గురి చేసినట్లు బాధితురాలు పోలీసుల ముందు గోడు వెళ్ళబోసుకుంది. మొదటిసారి ఆడపిల్లకు జన్మనిచ్చిన సమయంలో కూడా అదనపు కట్నం తేవాలని భర్త, అత్తామామ తనను చిత్రహింసలు పెట్టారని బోరున విలపించింది. ఇంతకు ముందు రెండు సార్లు గర్భవతి కావడం, అందులోనూ రెండు సార్లు ఆడపిల్లలే పుట్టడంతో భర్త వేధింపులు మరింత ఎక్కువయ్యాయని తెలిపింది. అంతేకాదు పుట్టింటికి వెళ్లగొట్టాడని తెలిపింది. ఇప్పుడు తాను ఎటూ వెళ్లలేని స్థితిలో ఉన్నానని, పైగా గర్భం దాల్చి ఉన్నానని తనకు దిక్కు ఎవరంటూ భర్త అక్బర్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ వేడుకుంటోంది.

## మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు రద్దు.?

**మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ట్రైన్స్ రద్దు చేస్తున్నట్లు సమాచారం రావడంతో రైల్వే శాఖ స్పందించింది. కుంభమేళా స్పెషల్ ట్రైన్స్ రద్దు చేయలేదని.. చేయబోమంటూ రైల్వేశాఖ ప్రకటించింది. మరి ఆ వివరాలు ఏంటో ఈ స్టోరీలో ఇప్పుడు తెలుసుకుందామా మరి..**

ప్రయాగ్‌రాజ్‌కు జన ప్రవాహం పోటెత్తింది. ఎటుచూసినా జనమే జనం. ఇసుకేస్తే రాలనంత జనం అక్కడ కనిపిస్తున్నారు. వేలు, లక్షలు కాదు.. ఏకంగా కోట్ల జనం పుణ్యస్నానాలు



ఆచరిస్తున్నారు. మరి తొక్కిసలాట నేపథ్యంలో రైల్వే శాఖ ట్రైన్స్ తగ్గిం చిందా? దీనికి సంబంధించి వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా.. తొక్కిస లాట నేపథ్యంలో మహా కుంభమేళా స్పెషల్ ట్రైన్స్ రద్దు చేశారంటూ వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని పేర్కొంది రైల్వేశాఖ. కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు రద్దు చేయలేదని.. చేయబోమంటూ ప్రకటించింది. ప్రయాగ్‌రాజ్ స్టేషన్ నుంచి 360 రైళ్లను నడుపుతున్ననట్లు వెల్లడించింది. కాగా, తొక్కిసలాట నేపథ్యంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడారు యుపీ సీఎం యోగి ఆదిత్యనాథ్. వీలైనన్ని ఎక్కువ రైళ్లు నడపాలని కేంద్ర మంత్రిని యోగి కోరారు. ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రతి 4 నిమిషాలకో ట్రైన్ నడుపుతున్నట్లు రైల్వేశాఖ ప్రకటనలో తెలిపింది. అలాగే రద్దీని నియంత్రించేందుకు మహా కుంభమేళాకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని స్పెషల్ ట్రైన్స్‌ను పట్టాలెక్కిస్తోంది. మరోవైపు మౌని అమావాస్య నాడు ప్రయాగ్‌రాజ్ కుంభమేళా జనసంద్రంగా మారింది. ఇవాళ ఒక్కరోజే 5 కోట్ల 4 లక్షల మందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. మధ్యాహ్నం 2 గంటల తరువాత సాధువుల అమృత్ స్నాన్ వైభవంగా తిరిగి ప్రారంభమయ్యింది. అధికారులకు సాధువులు , సంతువులు పూర్తిగా సహకరిస్తున్నారు. 13 అఖాడాలకు చెందిన సాధువులు పుష్కర ఘాట్లకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. నాగ సాధువుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. పుష్కర ఘాట్లన్నీ స్వామీజీలతో నిండిపోయాయి. ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## జగన్ హయాంలో విద్యావ్యవస్థ విధ్వంసం..

**(మొదటిపేజి తరువాయి)** స్పష్టంగా వెల్లడించిందన్నారు. అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు.. తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం.. ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయని మండిపడ్డారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొందన్నారు. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతు న్నామన్నారు.

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణకు
## పవన్‌కల్యాణ్ ఆదేశం

**(మొదటిపేజి తరువాయి)** ఉంది? లబ్ధి పొందిందెవరో తేల్చాలని.. దీనిపై చట్టపరంగా ముందుకెళ్లాలన్నారు. సత్వరమే ప్రాథమిక నివేదిక అందించాలని పీసీసీఎఫ్‌ను పవన్ ఆదేశించారు.

# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ మాస్టర్ ప్లాన్..

## సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రచారం..

**భారతీయ జనతా పార్టీ.. పలు రాష్ట్రాల్లో అవలంభించిన గెలుపు ఫార్మూలాను ఢిల్లీ గల్లీలో అమలు చేయబోతోంది. ఏపీ సెంటిమెంట్‌తో ఢిల్లీలో కూడా తిరుగులేని విక్టరీ కొట్టాలని భావిస్తోంది బీజేపీ అధిష్ఠానం.. సార్వత్రిక ఎన్నికల ప్రభంజనం తర్వాత మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 132 స్థానాల్లో గెలిచి బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది.**

భారతీయ జనతా పార్టీ.. పలు రాష్ట్రాల్లో అవలంభించిన గెలుపు ఫార్మూలాను ఢిల్లీ గల్లీలో అమలు చేయబోతోంది. ఏపీ సెంటిమెంట్‌తో ఢిల్లీలో కూడా తిరుగులేని విక్టరీ కొట్టాలని భావిస్తోంది బీజేపీ అధిష్ఠానం.. సార్వత్రిక ఎన్నికల ప్రభంజనం తర్వాత మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 132 స్థానాల్లో గెలిచి బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఫలితాలు మోదీకి ఎంతో శక్తినిచ్చాయి. విడిపోతే అంతర్ధానమైపోతాం.. ఒక్కటిగా ఉం టే సురక్షితంగా ఉంటాం అనే నినాదాలతో పాటు బంగ్లాదేశ్ చొరబాటుదారుల సమస్యను బలంగా లేవనెత్తారు. వీటితో పాటు ఏపీలో కూటమి నేతల ప్రచారం బాగా కలిసొచ్చింది. ఇలా అన్నీ కలిసి మహాయుతి కూటమికి తిరుగులేని విజయాన్నందించాయి. ఎన్డీఏ సంఖ్యా బలంలో కీలకంగా టీడీపీ, జనసేన.. వేర్వేరు రాష్ట్రాల్లో ఎన్డీఏ గెలుపు కోసం తమవంతు పాత్రను పోషిస్తున్నాయి. మరత్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతాల్లో జనసేన అధినేత పవన్



కల్యాణ్‌తో బీజేపీ అధిష్ఠానం ప్రచారం చేయించింది. మొత్తం ఐదు బహిరంగ సభలు.. రెండు రోడ్ షోలకి ప్లాన్ చేసింది. తెలుగువాళ్లు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతాల్లో పవన్‌తో ప్రచారం చేయించి ఓట్లను రాబట్టుకోవడంలో సక్సెస్ అయింది. సీఎం చంద్రబాబు ప్రచారానికి వెళ్లాల్సి ఉన్నా ఆఖరి నిమిషంలో మహారాష్ట్ర పర్యటన రద్దు రద్దయింది.

**సెంటిమెంట్‌గా భావిస్తోన్న బీజేపీ అధిష్ఠానం.. చంద్రబాబు, పవన్ ప్రచారం..** ఏపీలో కూటమి నేతలు మహారాష్ట్రలో ప్రచారానికి వెళ్లడం.. అక్కడ విజయం సాధించడాన్ని బీజేపీ సెంటిమెంట్‌గా భావిస్తోంది. ఇప్పుడదే సెంటిమెంట్‌ను ఢిల్లీలోనూ ప్రయోగించాలనుకుంటోంది. హస్తినలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, విపక్ష పార్టీలు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఎం చంద్రబాబును ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో దింపబోతుంది. ఫిబ్రవరి 1న ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు చంద్రబాబు. తెలుగువాళ్లు నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయబోతున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కూడా ప్రచారంలో పాల్గొంటారని తెలుస్తోంది. బహిరంగ సభలు, రోడ్ షోలు ఎక్కడెక్కడ ఎలా ఉండాలన్న దానిపై త్వరలో క్లారిటీ రానుంది. కూటమి నేతల ప్రచారం మహారాష్ట్రలో వర్కవుట్ అయినట్టే ఢిల్లీలోనూ కలిసొస్తుందని బీజేపీ అధిష్ఠానం లెక్కలేసుకుంటోంది.

**హస్తినలో విజయం సాధించాలన్న పట్టుదలతో బీజేపీ..** ఢిల్లీలో ఆప్ వరుసగా రెండుసార్లు అధికారాన్ని చేజిక్కించుకుంది. ముచ్చటగా మూడోసారి విక్టరీ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అటు బీజేపీ మాత్రం ఆప్ విజయాలకు బ్రేక్ వేసి హస్తినలో కాషాయ జెండా ఎగరేయాలని కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే తమ పార్టీ అభ్యర్థుల మద్దతు కోసం మిత్రపక్షాలను రంగంలోకి దింపాలని భావిస్తోంది.

## రాకెట్ ప్రయోగాలు...
# శ్రీహరికోట నుంచే ఎందుకు?

**రాకెట్స్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోట గురించి అందరికి తెలిసిందే. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఉంది. శ్రీహరికోట సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగాలు చేస్తున్నారు. అయితే రాకెట్ల ప్రయోగం కోసం శ్రీహరికోటనే ఎందుకు ఉంది. దేశంలో ఎన్నో ప్రాంతాలు ఉండగా, ఇక్కడే ఉందుకు?**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అనేక విజయాలు సాధిస్తోంది. ఇప్పుడు ఇస్రో సరికొత్త రికార్డు బద్దలు కొట్టింది. ఇస్రో తన 100వ రాకెట్‌ను ప్రయోగించి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బుధవారం ఏపీలోని నెల్లూరులోని శ్రీహరి కోట సతీష్‌ధావన్ నుంచి ఉదయం 6.23 గంటలకు GSLV-F15ని నింగిలోకి ప్రయోగించి రికార్డ్ సృష్టించింది. అయితే రాకెట్ ప్రయోగానికి శ్రీహరికోటనే ఎందుకు



ఎంచుకున్నారన్న సందేహం చాలా మందిలో వస్తుంటుంది. ఇరత ప్రాంతాలు ఉన్నాయి కదా.. అక్కడే ఎందుకు అనేది తెలుసుకుందాం. ఏపీలోని నెల్లూరు జిల్లా శ్రీహరి కోటను రాకెట్ ప్రయోగం కోసం ఎంచుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా శ్రీహరికోట భూమధ్య రేఖకు దగ్గరగా ఉండటం. ఇక్కడి నుంచి రాకెట్ ప్రయోగిస్తే తక్కువ ఖర్చుతో చేసుకోవచ్చు. అంతేకాదు సెకన్‌కు 0.4 కిలోమీటర్ల అదనపు వేగం వస్తుంది. భూభ్రమణం వల్ల రాకెట్‌కు గంటకు 1440 కిలోమీటర్ల అదనపు వేగం కలిసొస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే భారత్‌లో శ్రీహరికోట, ఫ్రెంచ్‌గయానాలో కౌరూ, అమెరికాలో ఫ్లోరిడా కెన్నడీ స్పేస్ సెంటర్‌లు భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్నాయి. అందుకే వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ కౌరూ అంతరిక్ష కేంద్రం నుంచే యూరప్ దేశాలు తమ రాకెట్ ప్రయోగాలను నిర్వహిస్తున్నాయి.

**శ్రీహరికోట చుట్టూ సముద్రం:** ఇంకో విషయం ఏంటంటే శ్రీహరికోట చుట్టూ సముద్రం ఉంటుంది. ఏ కేంద్రం నుంచి అయినా రాకెట్ ప్రయోగించినప్పుడు అది సక్సెస్ అవుతుందన్న గ్యారంటీ ఉండదు. ప్రయోగం చేపట్టిన తర్వాత అది ఆకాశంలోకి లేచిన తర్వాత కొన్ని సాంకేతిక కారణాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయంలో రాకెట్ జనవాసాల ఇళ్లపై కూలిపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల పెద్ద ప్రాణ నష్టంతో పాటు ఆస్తినష్టం సంభవించే అవకాశం ఉంటుంది. శ్రీహరి కోట చుట్టూ సముద్రం ఉన్నందున ఏదైనా సాంకేతిక కారణాల వల్ల రాకెట్ కూలిపోతే సముద్రంలో పడిపోతుంది. దీని వల్ల ఎవ్వరికి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టంగాని సంభవించే ఆస్కారం ఉండదు. అందుకే సముద్రం సమీపంలోనే శ్రీహరికోట ఉండటంతో దీనిని రాకెట్ ప్రయోగ కేంద్రంగా ఎంచుకున్నారు.

**ప్రయోగాలకు వాతావరణం అనుకూలంగా..** ఏ ప్రయోగం చేపట్టినా ముందుగా వాతావరణం అనుకూలంగా ఉండాలి. అప్పుడే రాకెట్ ప్రయోగం విజయవంతం అవుతుంది. అలాగే రాకెట్ ప్రయోగం చేపట్టే ప్రాంతంలో ఎక్కువ వర్షపాతం ఉండకూడదు. అలా ఉన్నా ప్రయోగాలు సక్సెస్ కాలేవు. అంతేకాదు ఎండలు కూడా ఎక్కువగా ఉండకూడదు. శ్రీహరికోటలో ఏడాది పొడుగునా సాధారణ వాతావరణమే ఉంటుంది. వర్షాలు గానీ, ఎండలు గానీ ఎక్కువ ఉండవు. కేవలం అక్టోబర్, నవంబర్ నెలలో మాత్రమే భారీ వర్షాలు కురుస్తాయి. మిగతా నెలలో తక్కువ వర్షాలే ఉంటాయి. మిగతా పది నెలల్లో ప్రయోగాలకు అనుకూలమే.

**ధృఢమైన భూమి:** రాకెట్ ప్రయోగం చేపట్టే సమయంలో భూమి తీవ్రంగా కంపిస్తుంది. అలాంటి సమయంలో రాకెట్ ప్రయోగం చేపట్టే ప్రాంతం భూమి దృఢంగా ఉండాలి. శ్రీహరికోటలో భూమి రాళ్లతో అత్యంత దృఢంగా ఉంటుంది. మన భారతదేశంలో రాకెట్ ప్రయోగానికి అనుకూలంగా ఉండే ప్రాంతం ఒక్క శ్రీహరికోట మాత్రమే. చుట్టూ సముద్రం ఉండటం, తక్కువ వర్షపాతం ఉండటం, ఎండలు ఎక్కవగా ఉండకపోవడం, బలమైన భూమి ఉండటం ప్రధాన కారణాలు. శ్రీహరికోటలాగా మన దేశంలో మరొక ప్రదేశం లేదు.

**మొదట కేరళలో ఏర్పాటు:** నిజానికి అంతరిక్ష పరిశోధనా కేంద్రాన్ని ముందుగా కేరళలోని తుంబలో ఏర్పాటు చేశారు. ప్రయోగాలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. ముందుగా ప్రయోగ కేంద్రంగా ఉన్న తుంబ.. తర్వాత పూర్తి స్థాయిలో రాకెట నిర్మాణం కేంద్రంగా మారింది. ఇప్పుడు అక్కడ ఎలాంటి ప్రయోగాలు చేపట్టరు. కేవలం రాకెట్ నిర్మాణం కోసం మాత్రమే పనులు జరుగుతాయి. ఇదండీ.. శ్రీహరికోటను రాకెట్ ప్రయోగశాలగా ఎంచుకోవడానికి ప్రధాన కారణాలు.

**అందులో ఒకటి భూమధ్య రేఖకు శ్రీహరికోట దగ్గరగా ఉండటం:** ఇక్కడి నుంచి రాకెట్ ప్రయోగిస్తే పైసా ఖర్చు లేకుండా దానికి సెకన్‌కు 0.4 కిలోమీటర్ల అదనపు వేగం వస్తుంది. భూభ్రమణం వల్ల రాకెట్‌కు గంటకు 1440 కిలోమీటర్ల అదనపు వేగం కలిసొస్తుంది. భారత్‌లో శ్రీహరికోట, ఫ్రెంచ్‌గయానాలో కౌరూ, అమెరికాలో ఫ్లోరిడా కెన్నడీ స్పేస్ సెంటర్‌లు భూమధ్య రేఖకు సమీపంగా ఉన్నాయి. ఈ కారణంగానే వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా.. కౌరూ అంతరిక్ష కేంద్రం నుంచే యూరప్ దేశాలు రాకెట్లను ప్రయోగిస్తున్నాయి. రాకెట్ ఒక్కసారి గాల్లోకి లేచిన తర్వాత నేరుగా నింగిలోకే వెళ్తుందన్న గ్యారెంటీ అన్నిసార్లూ ఉండకపోవచ్చు. సాంకేతిక కారణాలతో అప్పడప్పుడు రాకెట్‌లు గాడి తప్పి కూలిపోతూ ఉంటాయి. అలాంటప్పుడు ఆ రాకెట్ శకలాలు జనావాసాల మీద పడితే ప్రాణనష్టం జరుగుతుంది. కానీ, శ్రీహరికోటకు చుట్టూ సముద్రమే ఉంది. అందువల్ల అనుకోని కారణాలతో ప్రయోగం విఫలమై రాకెట్ కూలినా సముద్రంలో పడేందుకే ఎక్కువ అవకాశం ఉంటుంది. రాకెట్ ప్రయోగాలకు వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఎక్కువ వర్షపాతం ఉండకూడదు. ఎండలు మండకూడదు. శ్రీహరికోటలో ఏడాది పొడుగునా సాధారణ వాతావరణమే ఉంటుంది. వర్షాలు, ఎండలు అతిగా ఉండవు. ఒక్క అక్టోబర్, నవంబర్‌లో మాత్రమే భారీ వర్షాలు కురుస్తాయి. మిగతా 10నెలలు ప్రయోగాలకు అనుకూల సమయమే. రాకెట్ ప్రయోగం సమయంలో భూమి తీవ్రంగా కంపిస్తుంది. దాన్ని తట్టుకునేలా భూమి అత్యంత ధృడంగా ఉండాలి. శ్రీహరికోటలో భూమి రాళ్లతో అత్యంత ధృడంగా ఉంటుంది. నిజానికి అంతరిక్ష పరిశోధనా ప్రయోగ కేంద్రాన్ని మొదట కేరళలోని తుంబలో ఏర్పాటు చేశారు. తొలుత రాకెట్ల ప్రయోగ కేంద్రంగా ఉన్న తుంబ.. తర్వాత పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా మారింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు కారు దూరమా?

**షెడ్యూల్ విడుదలైనా కనిపించని హడావుడి!**


ఉద్యమకాలం నుంచి నేటిదాకా, ఎన్నికలేవైనా, ఉప ఎన్నిక ఏదైనా.. పోటీకి సై అంటూ దూకుడుగా ముందుకొచ్చే గులాబీ పార్టీ.. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. ధోరణి మార్చేసినట్టు కనిపిస్తోంది. ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్రస్థాయిలో పోరాటం చేస్తూ.. మరోసారి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న బీఆర్ఎస్ పెద్దలు.. త్వరలో జరగునన్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో మాత్రం.. ఎటూ తేల్చలేకపోతున్నారు. ఏ ఎన్నికలైనా సవాల్‌గా తీసుకుని పోరాడే తెలంగాణ భవన్ ఉరఫ్ బీఆర్ఎస్ భవన్.. కీలకమైన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదలైనా కామ్‌గానే ఉంది. పోటీకి దూరమన్నట్టుగా పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపుతోంది. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఇప్పటికే ప్రధాన పార్టీలు దృష్టి పెట్టాయి. అయితే, మొన్నటి దాకా రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఅర్ఎస్ మాత్రం ఈ ఎన్నికలకి దూరంగా ఉండే అవకాశాలు కనబడుతున్నాయి. ఇప్పటికే పలువురు అశావాహులు సొంతంగా ప్రచారం నిర్వహిస్తున్నా.. పార్టీ నుంచి మాత్రం ఎక్కడా అధికారిక సమావేశం జరగలేదు. ఉత్తర తెలంగాణలో 40 నియోజకవర్గాలను కవర్ చేసే ఈ ఎమ్మెల్సీ స్థానంలో.. బీఆర్ఎస్‌కు గట్టిపట్టే ఉంది. ప్రతీ ఎన్నికల్లో కారు దూకుడు.. ఒక రేంజ్‌లో కనిపించేది. ఒకరకంగా చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల తరువాత తెలంగాణలో ఇది అత్యంత కీలకమైన ఎన్నికగా చెప్పొచ్చు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుల నియోజకవర్గాలు సైతం.. ఈ ఎమ్మెల్సీ పరిధిలోనే ఉన్నాయి. అయినా సరే, పోటీ విషయంలో మాత్రం ఆ పార్టీ స్పష్టత ఇవ్వడం లేదు.

## మండల అభివృద్ధికి
# నావంతు కృషి నేను చేస్తా..

**ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**ఆత్రేయపురం మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం జనవరి 29సూర్య న్యూస్ :** మండలం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసి అన్ని వసతులు కల్పిస్తామన్నారు. మండలం అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నుంచి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటిని త్వరితగతిన మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. మండల అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారించాలని అధికారులకు సత్యానందరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, మండలం ఎంపీపీ కుండా అన్నపూర్ణ, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, మండల ఎంపీడీవో వెంకట రామన్,ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.





# హెల్మెట్ వినియోగం తప్పనిసరి....

**జిల్లా రవాణా శాఖ**

**కృష్ణా బ్యూరో జనవరి 29సూర్య న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని జిల్లా రవాణా శాఖ అధికారి బిఎస్ఎస్ నాయక్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు ఆదేశాలతో గురువారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేయడంపై మహిళా పోలీసులతో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ లో మచిలీపట్నం టౌన్ సర్కిల్ మహిళా పోలీసులు, శక్తి టీమ్స్, స్పెషల్ పార్టీ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. బైక్ ర్యాలీ బందర్ కోనేరు సెంటర్ నుండి ప్రారంభమై, లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట, కోటవారి తుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా మహిళా పోలీసులు ద్విచక్ర వాహనాలు నడిపిస్తూ, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం ఎంత అవసరమో ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ మరియు ట్రాఫిక్ ఎస్ఐలు ఇంచార్జ్ డిటిఓ శ్రీనివాస్ నాయక్ , ఎంవిఐ సిద్దిక్ , ఏఎంవీఐ సోనీ ప్రియా తదితరులు పాల్గొన్నారు.




# గన్నవరంను ఐటి హబ్ గా అభివృద్ధి చేయాలి
## కోరిన ఎమ్మెల్యే

**గన్నవరం జనవరి 29 సూర్య న్యూస్** గన్నవరం ను ఐటి హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని హెచ్ సి ఎల్ టెక్ సంస్థ ప్రతినిధులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కోరారు. బుధవారం విజయవాడ ఎమ్మెల్యే కార్యాలయంలో హెచ్ సి ఎల్ టెక్ విజయవాడ సెంటర్ హెడ్ శివప్రసాద్, జి డబ్ల్యు ఎస్/అడ్మిన్ హెడ్ జి. శ్రీనివాసరావు యార్లగడ్డ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎస్ఎల్ టెక్నాలజీస్ కేంద్రం అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, మరియు మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. ఐటీ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గన్నవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటంతో ఈ ప్రాంతం ఐటి అభివృద్ధికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని చెప్పారు. బెంగుళూరు తరహా అనువైన వాతావరణం ఇక్కడ ఉందని చెప్పారు. హెచ్ సి ఎల్ టెక్ తమ కార్యకపాలను విస్తారం చేయాలనీ కోరారు.



## అంతర్జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు
# టెక్నికల్ అఫీషియల్ గా పరుశ రాముడు



**కర్నూలు జనవరి 29 సూర్య న్యూస్** ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలకు టెక్నికల్ అధికారిగా కర్నూలు జిల్లా కి చెందిన పరుశ రాముడు ఎంపికయ్యారు. ఫిబ్రవరి నెల 1 తేదీ నుంచి 3 వ తేదీ వరకు నేపాల్ దేశంలోని కోసి రాష్ట్రంలో నీ ఇతహరి పట్టణంలో జరుగునున్న రెండవ ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలు టెక్నికల్ అఫీషియల్ గా ఎంపికైనట్టు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు పరుశ రాముడు తెలిపారు. పోటీలలో పాల్గొనే భారత జట్టుతో ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పరుశ రాముడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ , షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదా లో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరంలో నిర్వహించిన మొదటి వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పోటీలకు భారత జట్టు మేనేజర్ గా వ్యవహరించినట్టు తెలిపారు.

# మడకలో కన్నెర్ర చేస్తున్న..మట్టి బుసక మాఫియా..!

**అధికారుల హెచ్చరికలను సైతం పట్టించుకోని మాఫియా...!**

**కృష్ణా బ్యూరో జనవరి 29 సూర్య న్యూస్ :** పెడన ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా మట్టి ఇసుక బుసక త్రవ్వకాలు చేపట్టరాదని అలా చేపడితే చర్య ఉంటుందని హెచ్చరించినప్పటికీ మట్టి మాఫియా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. అధికారులు మాఫియా పై చర్య తీసుకోవడానికి సాహసించిన రాజకీయ పలుకుబడి కలిగిన వారు కావడంతో అధికార యంత్రాంగం ఆలోచించవలసిన పరిస్థితి పెడన నియోజకవర్గంలో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయినా అధికార యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం అనుమతులు లేకుండా చేపట్టిన త్రవ్వకాలపై చర్య తీసుకోవడానికి ముందడుగు వేయడం జరుగుతుంది. మండల తాసిల్దారు రెవెన్యూ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నిరంతర పర్యవేక్షణలో ఉండే విధంగా చర్య తీసుకుంటున్నారు. కానీ ఇటీవల పెడన మండలం మడక లో ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పెద్ద ఎత్తున బుసక తరలించి మెరక చేసే పనులు మాఫియా నిమగ్నమై ఉంది. దానిపై రెవెన్యూ అధికారులకు అనేక ఫిర్యాదులు కూడా అందినట్లు తెలుస్తోంది. కానీ రెవెన్యూ యంత్రాంగం పనులు తక్షణమే ఆపివేయాలని వారి వద్ద ఉన్న అనుమతులు కు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకురావాలని ఆదేశించినట్లు తెలుస్తుండగా కానీ రెవెన్యూ యంత్రాంగం మాటలను సైతం పక్కనపెట్టి వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. అన్ని అనుమతులు ఉన్నాయి అనే సాకుతో పెద్ద ఎత్తున మెరక చేసే పనులను చేపడుతున్నారు ఇప్పటికే రెవెన్యూ అధికారుల నుండి వారికి పనులు నిలిపివేసి అనుమతుల పారాలను కార్యాలయానికి తీసుకువచ్చి చూపించాలని కోరగా కానీ పనులకు సంబంధించిన యజమాని అధికారుల వైపు కూడా చూడని పరిస్థితి అంటే ఆ వ్యక్తి రాజకీయ పలుకుబడి కలిగిన వాడు కావడమే కారణంగా పలువురు తెలుపుతున్నారు. అదే ఒక నిరుపేద గుప్పెడు మట్టి ఇసుక బుసక తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తే అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు అక్కడ క్షణాలు మీద చేరుకొని హడావుడి చేయడం జరుగుతుంది. పలుకుబడిన వ్యక్తి కాబట్టే అధికారులను కూడా లెక్కచేయకుండా ఎలాంటి అనుమతులు ఉన్నది చూపకుండా పెద్ద ఎత్తున మట్టి పనులను చేపడుతున్నారు. దీనిపై అధికార యంత్రాంగం రాజకీయ నేతల స్పందన ఎలా ఉంటుందో మరిన్ని వివరాలు సూర్య వెలుగు లో వేచి చూద్దాం...





## చిరు ఉద్యోగులను భయభ్రాంతులకు
# గురిచేయడం తగదు

**స్థానిక రాజకీయ నాయకుల మాటలు విని కడుపు కొట్టొద్దు**

**ఏఐటీయూసి నాయకులు**

**వేంపల్లి జనవరి 29 సూర్య న్యూస్ :** గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో అంగన్వాడి చిరుద్యోగులను స్థానిక రాజకీయ నాయకుల మాటలు విని మానుకోవాలని నోటీసులతో భయపెట్టే విధానాలకు స్వస్తి పలకాలని బుధవారం వేంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడీపీవో సునీత ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్. మంజుల, ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా, జిల్లా నాయకులు రామాంజనేయులు, అంగన్వాడీ వర్కర్ యూనియన్ నాయకురాలు భవానమ్మ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుద్యోగులు అయినా అంగన్వాడి కార్యకర్తల పైన స్థానిక అధికార పార్టీ నాయకులు మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగించాలనే విధానాలు సరైనది కాదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం ఉంటే వారి అనుకూలంగా ఉన్న నియమించుకోవాలనే ఆలోచనతో స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు ఐసిడిఎస్ వేంపల్లి ప్రాజెక్టు పరిధిలోని చక్రాయపేట మండలం చిలేకం పల్లి పంచాయతీ నారపు రెడ్డి గారి పల్లె పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రంలోని సహాయకురాలును ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారని తొలగించాలని భావిస్తున్నారని చిరుద్యోగులను బెదరించడం, బలవంతాన అధికారులతో నోటీసులు ఇచ్చి తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని లేకపోతే జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు.



# మైనార్టీ నేతకు ఘన సన్మానం

**ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి...మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా**

**వేంపల్లె జనవరి 29 సూర్య న్యూస్:** వైఎస్ఆర్సీపి మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషాకీ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి ఆధ్వర్యంలో మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా కీ శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై ఆశక్తి కనబరచి తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రుల ఆశయాలను, ఆకాంక్షలను తమ విలువైన విద్యతో నెరవేర్చాలని, అధ్యాపకులు చెప్పిన బోధనలు అర్థం చేసుకుని, అందుకు అనుగుణంగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# బయోగ్యాస్ సిస్టం అవగాహన సదస్సు

**గన్నవరం జనవరి 29 సూర్య న్యూస్** హనుమాన్ జంక్షన్ పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని కాకని కళ్యాణ్ మండపం నందు అరుకా క్యాపిటల్ కంపెనీ సింగపూర్ మరియు సిస్టమ్ బయో కంపెనీ పూనే వారి సంయుక్తంగా కృష్ణా మిల్క్ యూనియన్ వారి సౌజన్యంతో ప్రాజెక్ట్ OASIS – కార్బన్ క్రెడిట్ ప్రోగ్రాం ద్వారా కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బయో గ్యాస్ సిస్టం ను ఏర్పాటు చేయుటకు గాను, పాడి రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుకా క్యాపిటల్ కంపెనీ మరియు సిస్టమ్ బయో కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బయో గ్యాస్ సిస్టం ద్వారా పశువుల వ్యర్థములతో రోజుకు 40 కేజీల పేడ, 80 లిటర్ల నీరు కలిపి బైయో గ్యాస్ నుఉత్పత్తి చేసి రోజుకు నాలుగు గంటల పాటు గ్యాస్ ను వినియోగించవచ్చు అని తెలిపారు. దీని పూర్తి ధర 50,000/– రూపాయలు ఖాగా కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు గాను సబ్సిడీపై 10% రైతులకు అందుబాటులో కి వచ్చే విధంగా ఏర్పాటు చేసినారు. దీని వినియోగము వలన మనకి రెండు గ్యాస్ సిలిండర్లుకు అయ్యే ఖర్చు మిగలగా బయోగ్యాస్ వారి కార్బన్ క్రెడిట్ పాయింట్లు ద్వార రెండు క్యూబిక్ యూనిట్లకు 100 రూపాయలు తిరిగి రైతులకు చెల్లించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు గారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మన సామజిక బాధ్యత గా పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పాడి రైతులు తమ వద్ద ఉన్న పశువుల వ్యర్థములతో (పేడ) స్వయంగా %దీ×ూ% గ్యాస్ ఉత్పత్తి చేసుకొని వినియోగించటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ,%ూ+వీ% చల్లా అన్వేష్ కుమార్ , క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు గారు , సిస్టమ్ బయో కంపెనీ ప్రతినిధులు, అరుకా క్యాపిటల్ కంపెనీ ప్రతినిధులు, వివిధ సంఘ అధ్యక్షులు , పాడి రైతులు ,యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు .



## మంచినీటి పైపులైన్ ప్రారంభించిన
# ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జనవరి 29 సూర్య న్యూస్:–** బయ్యారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామ ప్రజలు మంచినీటి కోసం గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి కొరతతో బాధపడుతున్న క్రమంలో గంధం పల్లి, కొత్తపేట పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మంచి నీళ్ల కోసం ఇబ్బంది గురించి మొరపెట్టుకోగా వెంటనే స్పందించి పైపులేని మంజూరు చేసి పని త్వరగా పూర్తి చేసి బుధవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంచినీటి పైపులైన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడియాల వెంకటరామయ్య,కారు బూతుల రామ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు,రవి,గట్టు శీను, అన్నపూర్ణ,చల్ల సురేష్,బోడా సాయి,సత్యం, దేశిని రాంబాబు,అశోక్ రెడ్డి,భూక్య శీను, సంతోష్,యాకూబ్,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తే ఖబడ్దార్..!

**అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తిన పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు జనవరి 29 సూర్య న్యూస్:** మంగళవారం విశాఖపట్నంలో గిరిజన ప్రజలు హక్కులను ఉల్లంఘించి మాట్లాడిన అయ్యన్న పాత్రుడు అనుచిత వ్యాఖ్యలపై పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బుధవారం పాడేరు లో తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు ఉన్నటువంటి జీవనాడి లాంటి జీవో 1/70 ఇది రాజ్యాంగం కల్పించిన చట్టం అలాంటి గిరిజన ప్రజలకు ఉన్నట్టువంటి జీవో నీ నిన్నా విశాఖపట్నం లో నిర్వహించిన సదస్సులో అరకు చలి ఉత్సవాలు పేరుతో శాసన సభ స్పీకర్ గా ఉన్న అయ్యన్న పాత్రుడు 1/70 సడలించాలని చేసినా వ్యాఖ్యలపై పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తీవ్రంగా ఖండించారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే 1/70 సడలిలిస్తేనే చెందుతుందా? ప్రభుత్వం పెట్టుబడులతో అభివృద్ధి చెయ్యండి..మైదాన ప్రాంతంలో మైనింగ్ చేస్తున్న అయ్యన్న పాత్రుడు ఇప్పుడు గిరిజన ప్రాంతంలో కన్ను పడిందా మా గిరిజన ప్రజల చట్టాలు హక్కులు జోలికి వస్తె నాకున్న ఎమ్మెల్యే పదవికి పక్కన పెట్టి ఎంతటి ఉద్యమానికి కైన సిద్ధమేనని అన్నారు, అయ్యన్న పాత్రుడు 1/70 సడలిస్తనంటే గిరిజన ప్రాంతంలో ఉన్న కూటమి నాయకులు ఏమాత్రం నోరు మేధపట్లేదు ఇదేనా మన గిరిజన ప్రాంత ప్రజలపై మీకున్న గౌరవం... రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి సంక్షేమం చెయ్ మని ఇచ్చారు, చేతనైతే మీరు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టండి అంతే కానీ గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాలపై భంగం కలిగించే విధంగా గురి పెడితే మాత్రం ఊరుకునిదే లేదని అయ్యన్న పాత్రుడు పై శాసన సభ్యులు మండిపడ్డారు,బి ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు తీమోతి, సర్పంచ్ గబ్బడి చిట్టి బాబు, మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ, సీనియర్ నాయకులు పి.రాజేష్,భూర మహేష్ , కూడ సుబ్రమణ్యం, మహిళా అధ్యక్షురాలు ఊర్వశీ రాణి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ కొండమీద వెంకటరమణ స్వామి మహొత్సవానికి

# వీధిలైట్లు ఇచ్చిన సర్పంచ్ ఏ.పార్వతి



**బుక్కరాయసముద్రం జనవరి 29 సూర్య న్యూస్ న్యూస్:-** బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీ నందు శ్రీశ్రీశ్రీ కొండమీద వెంకటరమణ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్బంగా సర్పంచ్ ఏ . పార్వతి గ్రామ పంచాయితీ నిధులతో దేవరకొండ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయటకు 100 వీధి దీపాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనాథ్, చందు మరియు నారాయణస్వామి కి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి శ్రీ సదా శివ,పంచాయితీ కార్యదర్శి సర్ధార్ , మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 1 వార్డ్ కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున

# పుట్టినరోజు వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల జనవరి 29 సూర్య న్యూస్** నంద్యాల పట్టణంలోని 1 వార్డు కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన టీడీపీ నాయకులు అభిమానుల మధ్య





పాల్గొని కేక్ కట్ చేసిన 1 వార్డు కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున,ఈ సందర్భంగా పలువురు టిడిపి వార్డు నాయకులు మాట్లాడుతూ టీడీపీ కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున లాంటి నాయకుడు టిడిపి పార్టీలోనూ 1 వార్డు లో కౌన్సిలర్ గా ఉండటం మన చేసుకున్న అదృష్టం అంటూ పలువురు టిడిపి నాయకులు ప్రశంసలు కురిపించారు టిడిపి యూత్ ప్రెసిడెంట్ (గుల్లి) మాట్లాడుతూ ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మా 1 వార్డ్ కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున అన్న ఎ కుటుంబం సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం పిచ్చుక కుటుంబానికే చెల్లిందని అటువంటి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం అనేది బాధ్యతగా తీసుకున్నామని తెలిపారు అనంతరం లెజెండ్ శీను మాట్లాడుతూ పిచ్చుక నాగార్జున పుట్టినరోజు అంటే మా ఇంటిలో పండగల చేస్తామని ఏది ఏమైనా పిచ్చుక నాగార్జున లాంటి నాయకుడు మా 1 వార్డులో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు పలువురు వార్డు నాయకులు కార్యకర్తలు ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం పిచ్చుక నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పలువురు వార్డు నాయకులు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

### అంబేద్కర్ ఆశయ సాధన బిజెపితోనే సాధ్యం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్


**వేంపల్లె జనవరి 29 సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



పేర్కొన్నారు. బుధవారం సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదని, గత ఎన్డీఏ ప్రభుత్వంలో దివంగత ప్రధాని వాజ్ పేయ్ భారతరత్నతో గౌరవించినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ భావితరాలకు తెలిసేలా అంబేద్కర్ సేవలను గుర్తిస్తూ పంచతీర్థ పేరుతో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్పూర్తితో సుపరిపాలన అందిస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, దొంతు సుమన్, ఈశ్వర్ రెడ్డి, సునీల్, చరణ్, రంగారెడ్డి, ప్రసాద్, సూరి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ వృద్ధులకు వసుధా చేయూత

**మణుగూరు జనవరి 29 సూర్య న్యూస్ :** క్షత్రియ సంఘంలోని అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు మందులు కొనుగోలు కోసం వసుధ ఫౌండేషన్ చేయూత



నందించింది. బుధవారం మణుగూరు లో జరిగిన కార్యక్రమంలో క్షత్రియ సంఘానికి చెందిన 8 మంది వృద్ధులకు మందుల కొనుగోలు కోసం ఒక్కొక్కరికి రూ 5 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆదేశాల మేరకు వృద్ధులకు నగదును భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణాధికారి, క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వేగేశ్న రామకృష్ణంరాజు, సుబ్బరాజు , రామచంద్ర రాజు లు అందజేశారు ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, క్షత్రియ సేవా సంఘం మణుగూరు సభ్యులు పాల్గొన్నారు.

# మార్చ్ ఒకటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

### ఉదయం 09.00గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు పాడేరు డివిజన్ లో 16, రంప, చింతూరు డివిజన్లలో 10 కేంద్రాలు

### ఫిబ్రవరి ఐదు నుండి ప్రాక్టికల్ పరీక్షలు...ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 12.00 మరియు మధ్యాహ్నం 02.00 నుండి 05.00 వరకు

### 144 సెక్షన్ అమలు -పకడ్బందీగా పరీక్షల నిర్వహణ:జేసి డా. అభిషేక్ గౌడ

**పాడేరు జనవరి 29సూర్య న్యూస్:** మార్చి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగనున్నందున పరీక్షా కేంద్రాల వద్ద కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్ కు ఆశ్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జరిగిన సమీక్షా సమావేశంలో జేసి మాట్లాడుతూ ముందుగా ఫిబ్రవరి ఐదవ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.00 నుండి 05.00 వరకు జిల్లా వ్యాప్తంగా 60 కళాశాలలలో జరుగుతాయన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు 26 కేంద్రాలలో జరుగుతాయని వివరించారు. ఈ పబ్లిక్ పరీక్షలు 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఎంపిక చేసిన 26 కేంద్రాలలలో నిర్వహిస్తామన్నారు. అందులో పాడేరు డివిజన్ లో 16 కేంద్రాలు, రంపచోడవరం డివిజన్ లో ఏడు కేంద్రాలు, చింతూరు డివిజన్ లో మూడు కేంద్రాలు



గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టుపక్కల జిరాక్ష్ షాపులు మూసివేయించాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో తాగు నీరు ఏర్పాటు చేయాలని, ఒక ఎఎన్ఎం ను కేటాయించి హెల్త్ కిట్ సిద్ధంగా ఉంచాలని, కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని జేసి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని, ఆన్సర్ షీట్లను రిసెప్షన్ కేంద్రం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు పోలీసు వారి సహకారంతో జాగ్రత్తగా తరలించాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు వెంటనే సీల్డ్ పార్సెల్ స్పీడ్ పోస్ట్ లో పంపాలని ఆదేశించారు. రంపచోడ వరం, చింతూరు కు సంబంధించి రాజమండ్రి ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయంలోను, పాడేరు డివిజన్ కు సంబంధించి అనకాపల్లి జూనియర్ కళాశాలలోను డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డివిఇఓ కె. అప్పల రామ్, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్ రజని, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎపిసి స్వామీ నాయుడు, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాష, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, ఇపిడిసిఎల్, పోస్టల్, ఆర్టిసి శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి పల్లె లో పొలం పిలుస్తోంది

# అవగాహన కార్యక్రమం

**యాడికి జనవరి 28 సూర్య న్యూస్** మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి





మహబూబ్ బాషా తెలియజేశారు. అలాగే రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు కొన్ని సూచనలు,, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నుండి పంటను కాపాడుకోవాలి అన్నారు. కత్తెర పురుగు నివారణ కొరకు తొలిదశలో పురుగు నివారణకు క్లోరిఫైరిఫాస్ 20% ఇ.సి. 2.5 మి.లీ/ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి., 80 గ్రా? మందు200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. విత్తిన 40-45 రోజుల దశలో: స్పైనోసాడ్ 45% ఎస్.సి. 60 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు లామ్డా సైహాలోత్రిన్ 20% ఇసి 200 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. మందులు పిచికారీ చేసేటప్పుడు మొక్కజొన్న మొవ్వ సుడులు బాగా తడిసేలా పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా , గ్రామ వ్యవసాయ అధికారి లలిత,రిలయన్స్ అధికార ప్రతినిధి గిరిబాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డి ఈ రమేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

# బిజెపి యువ మోర్చా నాయకులు

**హిందూపురం జనవరి 28సూర్య న్యూస్** హిందూపురం పురపాలక సంఘం ఎన్డీఏ కూటమి కాబోయే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డి ఈ రమేష్ ని భారతీయ జనతా




యువమోర్చా నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిజరిగినది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాం లో హిందూపురాన్ని అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు అనంతరం కాబోయే మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి,రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్,జిల్లా కార్యదర్శి సునీల్,పట్టణ అధ్యక్షులు జయకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి దత్తు,రమేష్,రవి,నరేష్, వినయ్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# ఆత్మీయ సమ్మేళన


**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 29 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణంలోని 10వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా



నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగెశప్ప , మునిసిపల్ వైస్ చైర్మన్ %డ% నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ గారు, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివ ప్రసాద్ , వార్డు కౌన్సిలర్ సుధాకర్ సమావేశంలో మాట్లాడుతూ 10వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్యకర్తల సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి, బుట్టా రేణుక విజయాన్ని సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో బడేసాబ్,అమీర్,యూసూఫ్,ఇమ్రాన్,జలీల్,గౌస్ తదితరులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## మారెమ్మ జాతరకు హాజరైన వైకాపా సమన్వయ కర్త దీపిక

**హిందూపురం జనవరి 29 సూర్య న్యూస్** స్థానిక పురం రూరల్ మండలం తూముకుంట గ్రామంలో బుధవారం మారెమ్మ జాతర వైభవంగా జరిగింది. అక్కడ మారెమ్మ జాతరలో వై



యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త టి.యన్.దీపిక హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, వైఎస్ఆర్సిపి లీడర్లు తిప్పేరు ద్రయ్య, ధనుంజయ రెడ్డి, మహేష్ గౌడ్, దేవరాజు, రామంజి, అయోగ్ భాష, బాలు, మనేసముద్రం గిరి, శ్రీరాములు ,శబరీష్ రెడ్డి, అయోబ్ బేగ్, ఆసిఫ్, సహారాబాను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ఫిలాసఫీలా.. ?

### రాష్ట్ర ప్రజలకు మళ్లీ పంగనామాలు పెట్టిన కూటమి సర్కార్...!...ప్రభుత్వానికి ప్రశ్నించిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు జనవరి 29 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతో కనికట్టు చేసి రకరకాల పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారం వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడేమో ఫిలాసఫీ లు చెప్తూ ధి గ్రేట్ మోసగాడు అని మళ్లీ రాష్ట్రా ప్రజలకు ప్రూవ్ చేసుకున్నారని అన్నారు.ఏ హామిలైతే ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చారు ఇవాళ్ళ ఆ హామీలను నెరవేర్చలేమని ఈ పథకాలు ఇవ్వలేమని నిసిగ్గుగా ప్రకటించి ప్రజలను దగాచేసాడు సాక్షాత్తు సచివాలయంలోనే ఈ ప్రకటన చెయ్యడం సిగ్గు చేటు అని అన్నారు, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలలు కావస్తోంది ఈ 9 నెలలు కాలంలోనే దాదాపు 1.19 లక్షల కోట్లు అప్పులు తీసుకు వచ్చారు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అభివృధి లేదు ఎక్కడ సంపద సృష్టించలేదు ? ఉద్యోగాలు ఇవ్వలేదు కూటమి పార్టీ నాయకులకు మాత్రమే సంపద సృష్టించుకొంటున్నారు అని అన్నారు,బిబిగత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేసి కులాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ మోకంలో చిరునవ్వును అందించి ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. మళ్ళీ సూపర్ సిక్స్ మోసాలు చూశారు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే రాష్ట్ర ప్రజలు మళ్లీ జగన్ ఏ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు తిమోతి, సర్పంచ్ గబ్బడి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ , సీనియర్ నాయకులు పి.రాజేష్, భూర మహేష్, నాయకులు కూడా సుబ్రమణ్యం, ఊర్వశీ రాణి తదితరులు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సూర్య



## ఎమ్మెల్యే నానితో పల్లె మురిసింది...

# ప్రగతిని సాధించింది..!

**రూ.5 కోట్లుతో ఆర్ &బి రోడ్డు పనులకు శ్రీకారం**

**ఎమ్మెల్యే నాని పని తీరు పై 40 గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న వైనం**

**ఎమ్మెల్యే నాని కి పూర్ణకుంభ స్వాగతాలతో బ్రహ్మరథం పట్టిన కూటమి శ్రేణులు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 29 సూర్య న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఎర్రవారిపాలెం మండలంలో సుమారు 5 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్డు





నిర్మాణ పనుల అభివృద్ధికి శ్రీకారం చుట్టడంతో చుట్టుపక్కల ఉన్న పల్లెలు మురిసిపోయాయి. మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఎర్రవారిపాలెం క్రాస్ నుంచి రాయచోటి వరకు ఉన్న 21 కిలోమీటర్ల దూరం వరకు రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో రాయచోటి ప్రయాణ మార్గానికి వెళ్లే ప్రజలకు ఎర్ర వారిపాలెం నుండి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారని అన్నారు. నాడు ఇంటింటి ప్రచారంలో ప్రజలకు తాను ఇచ్చిన మాటను నెరవేర్చేలా నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టానన్నారు. మారుమూల ప్రాంతాలు కూడా అభివృద్ధిని సాధించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అభివృద్ధికి అహర్నిషలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎమ్మెల్యే పులివర్తి నాని తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న 40 గ్రామాల ప్రజలు: 5కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులి వర్తి నాని 40 గ్రామాల ప్రజల సంతోష ఆనందాలకు కారణం గా మారారు.ఆర్ అండ్ బి రోడ్డు ప్రజల ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండడంతో పాటు వాణిజ్య, వ్యాపార సముదాయాలకు అనుకూలంగాను, మారుమూల గ్రామ ప్రజలకు రాజ మార్గంగాను నిలవడం తో ఎర్రవారిపాలెం మండల ప్రజలు ఎమ్మెల్యే పులివర్తి నాని పనితీరుపై హర్షాతి హర్షాలను వ్యక్తం చేశారు. తలకోన ఆలయ అర్చకులు ప్రసన్నకుమార్ వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతాలతో ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు

## పోలకల్ గ్రామంలోని సచివాలయాలను తనిఖీ చేసిన

# డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జివి రమణారెడ్డి

**సి.బెళగల్ జనవరి 29 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామంలో గల మూడు గ్రామ సచివాలయాలను కర్నూల్ డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జివి రమణారెడ్డి




ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది హాజరును, పలు రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని బయోమెట్రిక్ హాజరును ఇన్ టైంలో వేయాలని , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాసులు, మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి పంచాయతీ సెక్రెటరీ సునీల్ రాణి, నాగమణి , మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రిక్షా కార్మికులు,హమాలీలు,వలస కూలీలకు

# 10,000 పెన్షన్ అందించాలి

**మహాజన రాష్ట్ర సమితి అధ్యక్షులు యామవరం చంద్రశేఖర్**

**ప్రొద్దుటూరు జనవరి 29 సూర్య న్యూస్** రిక్షా కార్మికులు, హమాలీలు, వలస కూలీలకు 10,000 పెన్షన్ అందించాలని మహాజన రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు



యామవరం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిక్షా కార్మికులు, హమాలీలు, వలస కూలీల జీవన విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి వారి జీవన ప్రమాణాలు మెరుగు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆధునిక జీవన విధానంలో కూడా జన జీవన స్రవతిలో మోటు జీవితాన్ని గడుపుతున్న శ్రమ జీవులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండాలని, వీరికి నెలకు 10,000 రూపాయల ఆర్థిక సాయం గానీ, పెన్షన్ గానీ మంజూరు చేయాలని పేర్కొన్నారు . ఎన్నో ఏళ్లు గా పోరాడుతున్న వీరికి న్యాయం జరగలేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు వీరి గురించి ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎర్రన్న, బాలలక్ష్మమయ్య, ఎల్లయ్య, సుబ్బారాయుడు, సుదర్శన్, బాలకుమార్, జయరాముడు, సుధాకర్, గోపాల్, షరీఫ్, ఇదాయతుల్లా, చిన్నయ్య, అమీన్ బాష, బాల నరసింహులు, నారాయణ, భాస్కర్, పుల్లయ్య, ఆనంద్, శివాంజనేయులు, గంగులు, రిక్షా కార్మికులు, హమాలీలు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతులతోనే అధిక దిగుబడులు

**వ్యవసాయ శాఖ అధికారి ఏవో ధనలక్ష్మి**

**చిన్నగొట్టిగల్లు జనవరి 29 సూర్య న్యూస్** రైతులు సేంద్రియ పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏ ఓ ధనలక్ష్మి అన్నారు.మంగళవారం దిగవూ రు,



ఎగవూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు తాము పండించిన పంటకు ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. వరి , ఉలవలు పండించే పొలంలను పరిశీలించి గ్రామసభలు నిర్వహించి పంటలలో పాటించవలసిన మెలకువలు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారి శాఖలలో అమలవుతున్న పథకాలు వివరించారు. ఈ రబి సీసన్లో ఎరువుల యాజమాణ్యం, పురుగులు, తెగులు నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కిషోర్ రైతులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేసిన...

# తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి

**పులివెందుల జనవరి 29 సూర్య న్యూస్:** చంద్రబాబు నాయుడు నీతి అయోగ్ రిపోర్ట్ పై మాట్లాడితే వైయస్ అవినాష్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.సూపర్ సిక్స్ హామీల లో ఇప్పటికే పింఛన్లు పెంచడం జరిగిందని దీపం పథకం అమలు చేస్తున్నామని త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తాముమైయస్ జగన్ రాష్ట్రాన్ని నాశనం చేసినా కూడా మా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తాము అని అన్నారు.పాడ ద్వారా 6 వేల కోట్లు ఖర్చు చేశామనుకుంటున్న మీరు నీళ్ల కోసం ఇంత ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు.అరటి ధరలు ఎందుకు స్థిరీకరంగా ఉన్నాయో రైతులు మాట్లాడుకుంటున్నని టన్నుకు రెండు మూడు వేలు కమిషన్ పెట్టుకునేవారని అరటి లారీల కు డీజల్ కూడా వారి బంకుల్లోనే పట్టుకోవాలని షరతు విధించారన్నారు.ముగ్గు రాయి పై కూడా కమిషన్లు తీసుకున్నారన్నారు.అమ్మ ఒడి మూడేళ్లు మాత్రమే ఇచ్చారని అది కూడా 13000 రూపాయలు ఇచ్చారు తాము ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామన్నారు.పులివెందుల ప్రాంతం వైయస్ అవినాష్ రెడ్డి కుటుంబం చేతుల్లోకి వెళ్ళినప్పటి



నుంచి ఇక్కడ విచ్చలవిడిగా మట్కా జూదం ప్రారంభమైంది.ఆ మట్కా డబ్బులతోనే బ్యానర్లు వేయడం వైఎస్ అవినాష్ రెడ్డి ఇక్కడ జూదమాడి యువత డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలు పాల్పడుతున్నారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.పులివెందుల ప్రాంతంలో జరిగిన దొంగతనాలన్నీ మన రాష్ట్రానికి సంబంధించిన వారు కాదని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఆ దొంగతనాలు చేశారన్నారు.ఈ ప్రాంతంలో నీరు లేని చెరువుల కానీ ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆ సమస్యల పైన అవినాష్ రెడ్డి అధికారులతో చర్చించి వారి సమస్యలను తీర్చేలా కృషి చేయలేదన్నారు, వైయస్ జగన్ ఇంటి పక్కనే సిమెంట్ రోడ్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, భాకరాపురం ఏరియాలో అందర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని రాణి తోపు వద్ద రోడ్లు వెడల్పు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కడప అనంతపురం జిల్లాల కు ఉపమొగపడెల 3,500/- కోట్లతో చిత్రావతి డబల్ లిఫ్ట్ పనులను సాంక్షన్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వేంపల్లి మండల పరిశీలకుడు, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

## గ్గయ్యపేట బుద్ధ ధ్యాన కేంద్రాన్ని

# సందర్శించిన పీఎంసీ టీమ్

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి29 సూర్య న్యూస్** పిరమిడ్ మెడిటేషన్ చానల్ (పీఎంసీ)వారు భారతదేశ వ్యాప్తంగా చేపట్టిన ధ్యానభారతం కార్యక్రమంలో భాగంగా బుధవారం




జగ్గయ్యపేట బుద్ధ విహార్ పార్క్ లోని గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం సందర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది ధ్యానుల ను కలిసి వారి వారి అనుభవాలు,ధ్యానంలో



రాకముందు, వచ్చిన తర్వాత వారికి జరిగిన మేలు అనే విషయం పై ధ్యానులందరిని ఇంటర్వ్యూ చేసి వారి ఛానల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా 140 దేశాలలో లైవ్ టెలికాస్ట్ చేయటం ద్వారా ధ్యానం విశిష్టతను అందరికీ తెలియ జేయాలి అనే ఉద్దేశంతో వారు ధ్యాన భారతం కార్యక్రమం చేపట్టారు .జగ్గయ్యపేట పట్టణంలోని గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రంలో 20 మంది ధ్యానులతో ఇంటర్వ్యూ చేసి లైవ్ టెలికాస్ట్ చేశారు.జగ్గయ్యపేట బుద్ధ విహార్ పార్క్ లోని గౌతమ బుద్ధుని విగ్రహం , ధ్యాన కేంద్రం మరియు ధనం బోడు బౌద్ధ స్తూపం ప్రాముఖ్యత గురించి కూడా వారు ప్రత్యేకంగా వారి ఛానల్ ద్వారా 140 దేశాల ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు.పసుపుల పుల్లారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బివి రామారావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాస్, సోమరౌతు శ్రీనివాసరావు,,సుంకర సాంబశివరావు మీసాల బాలాజీ తదితర ధ్యానులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**గుంతకల్లు జనవరి 29 సూర్య న్యూస్ :** పట్టణంలోని భాగ్యనగర్ నందు ఉన్న గంట చర్చి పక్కన నివాసం ఉంటున్న నోయల్ ల్యాంబ్ అనే వ్యక్తి జీవితంపై విరక్తితో ఉరివేసుకుని



ఆత్మహత్య చేసుకున్నాడు అని గుంతకల్లు ఒకటో పట్టణ సిఐ బి.మనోహర్ తెలిపారు. బుధవారం ఆయన ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో సిఐ మనోహర్ మాట్లాడుతూ భాగ్యనగర్ లో నివాసం ఉంటున్న నోయల్ ల్యాంబ్ అనే వ్యక్తి రైల్వే ఉద్యోగిగా పని చేస్తూ ఉండేవాడు. కొన్ని సంవత్సరాల నుండి విధులకు వెళ్లకుండా ఉన్నందున, ఉన్నతాధికారులు అతనిని విధుల నుండి తొలగించారు. అదేవిధంగా నోయల్ ల్యాంబ్ కు 9 సంవత్సరాల క్రితం వివాహం చేసుకొని, కొద్దికాలం తర్వాత తన భార్యతో విడాకులు తీసుకుని ఒంటరిగా జీవించే వాడని తెలిపారు. అప్పటి నుంచి నోయల్ ల్యాంబ్ మద్యానికి బానిసై,కొన్ని నెలల నుంచి నోయల్ ల్యాంబ్ తన కుటుంబ సభ్యులకు కూడా దూరమై జీవిస్తున్నాడని, నోయల్ ల్యాంబ్ తల్లిదండ్రులు హైదరాబాదు నందు ఉంటున్నారు. మంగళవారం నాడు నోయల్ ల్యాంబ్ మద్యం తాగుటకు బానిస అయ్యి, ఆరోగ్యం క్షీణించినందున, ఒంటరిగా జీవిస్తున్నడంతో జీవితం పై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశంతో మంగళవారం తన సొంత ఇంటిలో రాత్రి ఇంటి పైకప్పు కు తాడుతో ఉరివేసుకొని చనిపోయాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో

**పెడన జనవరి 29 సూర్య న్యూస్ :** మండల ప్రజా పరిషత్తును జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మికంగా సీఈవో మండల పరిషత్ కి రావడంతో సిబ్బంది కంగు తిన్నారు. కార్యాలయాన్ని మొత్తం నిశ్చితంగా పరిశీలించారు. కార్యాలయం ముందు చెత్త ఉండటంతో సిబ్బందిని పిలిచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,, కార్యలయంలోని ఈ విధంగా చెత్త ఉంటే వేరే వారికి మీరేం చెప్తారు అని గద్దించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పంచాయతీల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి 10 గంటలకే చేరుకోవాలని, హుకుంజారీ చేశారు. పనిచేసే విషయంలో అలసత్యం వహించరాదని, నిబద్ధత తోపని చేయాలని కార్యాలయ సిబ్బంది తెలిపారు. కార్యాలయం తో పాటు కాంపౌండు ను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. మండలంలో అభివృద్ధి పనులు ఏ మేరకు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.

# హెల్మెట్ ధరించి కుటుంబ పెద్ద దిక్కుగా నిలవండి

**మద్యం తాగి వాహనం నడిపితే ప్రయాణం యమపురికే..రోడ్డు ప్రమాదాల నివారణలో యువత భాగస్వామ్యం కీలకం**

**పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే**








**కోనసీమ బ్యూరో ఆత్రేయపురం జనవరి 29 సూర్య న్యూస్:** బండి నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించడం వల్ల మీకే కాకుండా తమ కుటుంబ సభ్యుల రక్షణకు సోపానం లాంటిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే సత్యానందరావు హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.రోడ్డు భద్రతా నియమాల అవగాహనలో భాగంగా వాడపాలెం గ్రామం నుండి కొత్తపేట మారుతీ నగర్,కౌశిక రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్తపేట ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తపేటలో జరిగిన సమావేశంలో యువ నాయకులు బండారు సంజీవ్,సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్య సాగర్,తహశీల్దారు యడ్ల రాంబాబు,నాలుగు మండలాల స్టేషన్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ప్రమాదం జరగడం అంటే రోడ్డు మీద పడటం కాదు కుటుంబమే రోడ్డు మీద పడటమని ఉదహరించారు.రోడ్డు భద్రతా,ప్రమాదాల నివారణపై ప్రజలకు,వాహనదారులకు అవగాహన కల్పించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ విలువైన ప్రాణాలు కోల్పోకూడదనే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.అందుకే అందరికీ అవగాహన కల్పిస్తున్నాం,కేవలం మానవ తప్పిదాలు,నిర్లక్ష్యం,అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలకు కారణమని చెప్పారు.ద్విచక్ర వాహనం నడిపేతప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించడం,పెద్ద వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్టు ధరించడం అధిక వేగంతో ప్రయాణించడం ... ట్రిపుల్ రైడింగ్,బైక్ రేసింగ్, సామర్థ్యానికి మించి రవాణా చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి.పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు.రోడ్డు ప్రమాదాలకు గురై మీ కుటుంబాలకు దుఃఖం మిగల్చొద్దని అలాగే మీ తల్లిదండ్రులకు గర్భశోకం మిగల్చొద్దని సత్యానందరావు హితబోధ చేశారు.మద్యం తాగి వాహనం నడిపితే ఆ ప్రయాణం యమపురికే అని మద్యం తాగి ఆ మత్తులో వాహనం నడపడం వల్ల ప్రమాదాలే జరుగుతా యన్నారు.ఆ ప్రమాదాల వల్ల మీ ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటివారి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందనన్నారు.తద్వారా మీ కుటుంబాలకే కాదు ఎదుటి వారి కుటుంబాలకు శోకం మిగిల్చిన వారవుతారని చెప్పారు. గంజాయి మత్తు నీ కుటుంబం చిత్తు %గంజాయి మత్తు నీ కుటుంబాన్ని చిత్తు చేస్తుందని,నీ బతుకు నీ కుటుంబ సభ్యుల బ్రతుకును నడిరోడ్డు మీద పడేస్తుందనీ హితవు పలికారు.గతంలో మన నియోజకవర్గంలో గంజాయి ఏరులై పాడేదని గంజాయి మత్తులో విశాక్షణా రహితంగా దాడులు చేయడమే కాక తమకు తామే ప్రాణాలు తీసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు.గంజాయి మత్తులో పడి ప్రాణాలు కోల్పోయిన వాటి భార్యా పిల్లలు బ్రతుకులు చిత్రమైన ఘటనలు మన నియోజకవర్గంలో చూశామని కానీ నేడు మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి చారలు మన నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో కూడా తగ్గాయని తెలిపారు.నియోజకవర్గంలో ఎటువంటి మత్తు పదార్థాల అవశేషాలు కూడా లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సత్యానందరావు ఆదేశించారు. రోడ్డు ప్రమాద నివారణలో యువత భాగస్వామ్యం కీలకం,రోడ్డు ప్రమాదాలు జరిగేవి అధికంగా యువకులకేలని కావునా వారిని భాగస్వామ్యం చేయడం వల్ల,నియమాలు పాటించేలా చేయడం వల్ల ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం, అధికారులు సూచించిన నియమాలను పాటించాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### డిఎస్పీ రవీందర్ రెడ్డి

**మణుగూరు జనవరి 29 సూర్య న్యూస్** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత




మాసోత్సవాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం మణుగూరు డిఎస్పీ ఆధ్వర్యంలో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కార్మికులకు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి ఎందరో యువకుల జీవితాలు చిధ్రమై పోతున్నాయన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఫోర్ వీలర్ నడిపే వారు సిట్ బెల్ట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తమ వెంట కలిగి ఉండాలన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ, త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని తెలియజేశారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు ఫుట్ బోర్డు ప్రయాణం చేయద్దని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణించ కూడదని తెలిపారు. యువత ర్యాస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ లు వల్ల ప్రమాదాల బారిన పడి వాళ్ల విలువైన జీవితం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతీ కుటుంబం, సమాజం పట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేయాలన్నారు. తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చునని తెలిపారు. అలాగే ఎవరైనా రోడ్డు ప్రమాదాల బారిన పడితే పోలీసు వారికి,108కి సమాచారం అందించాలని, వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించడంలో సహాయపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్, బిటిపిఎస్ సీఈ, ఎస్ఈ, డీఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

### కమిషనర్, అగ్నిమాపక అధికారి కి...

## మొక్కలు అందించిన బ్లడ్ వారియర్స్ టీమ్

**కావలి జనవరి 29 సూర్య న్యూస్** కావలి మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ మరియు అగ్నిమాపక అధికారి సిద్దార్థ కు బ్లడ్ వారియర్స్ టీమ్ నిర్వాహకులు వినయ్ కుమార్,





మొహమ్మద్ అబ్దుల్ అలీం మరియు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి బుధవారం కలిసి పూల మొక్కను, ప్రశంసాపత్రం అందజేశారు. బ్లడ్ వారియర్స్ టీమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాలలో ప్రభుత్వ ఉద్యోగస్తులైన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, అగ్నిమాపక అధికారి సిద్దార్థ పాల్గొని రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని, ప్రభుత్వ హాస్పిటల్ కు ఆరోగ్య సమస్యలతో వచ్చే పేదలకు రక్తం అవసరమైనప్పుడు వారికి అందుబాటులో ఉచితంగా రక్తం అందాలంటే హాస్పిటల్ లోని బ్లడ్ బ్యాంకు నందు రక్త నిలువలు ఎల్లప్పుడు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ హాస్పిటల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నమాకు రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తాన్ని ఇస్తున్న ప్రభుత్వ అధికారులను అభినందించడం మా కనీస కర్తవ్యం గా భావిస్తున్నామని బ్లడ్ వారియర్స్ టీమ్ సభ్యులు తెలిపారు.

### హరి కిషోర్ న్యూరో హాస్పిటల్ లో ఫిబ్రవరి 1న

## అధునాతన వైద్య పరీక్షలు

**ప్రొద్దుటూరు జనవరి 29 సూర్య న్యూస్** ఫిబ్రవరి 1వ తేదీ నుండి హరి కిషోర్ న్యూరో స్పైన్ అండ్ ఇఎన్ కేర్ హాస్పిటల్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా ప్రజలకు అధునాతన



వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ హరి కిషోర్ పేర్కొన్నారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పట్టణంలో ప్రజలకు తమ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మూర్ఛ, పక్షవాతం లాంటి దీర్ఘకాలికవ్యాధు లు కూడా పరిశీలించి పరీక్షించి వైద్య సేవలు అందిస్తామన్నారు. పక్షవాతం సోకిన నాలుగు గంటల్లో తమ హాస్పిటల్ కి వస్తే మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రస్తుతం అధునాతన వైద్య సేవలు ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు వినికిడి లోపాన్ని కూడా నరైన వైద్య సేవలు అందిస్తామన్నారు. చెవి ముక్కు గొంతు సమస్యలు కూడా పరీక్షిం చి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నా రు. ఓపి ఉచితంగా చూస్తామన్నారు. ప్రజలు తమ వైద్య సేవలను వినియో గించుకోవాలన్నారు.

PUBLIC NOTICE

This is to inform that Bharat Petroleum Corporation Limited (BPCL) is proposing to establish a Retail Outlet at Survey Nos. 305/B2, LPM NO.2490, Vemugodu Village, Gonegandla Mandal, Kurnool District, Andhra Pradesh on site admeasuring Ac. 0.50 Cents, bounded on the North By Kodumur - Yemmiganur Road, South By: Land belongs to Janaki Mruthyunjaya, East by: Land belongs to Janaki Mruthyunjaya, West by: J.Naga Malleswara kumar land for which land is being taken on lease from Shri Janaki Mruthyunjaya S/o Janaki Ramappa, resident at Somisetty Nagar, Kurnool City, Kurnool District, AP.

If any person or entity (organized or inorganised) is having any right or claim in any manner over the said property, the same may be intimated to the undersigned at the below mentioned address along with relevant and necessary title documents to support their claim within 7 days from today.

For contact:


Territory Manager (Retail), Nellore Bharat Petroleum Corporation Limited 26-3-171/1, B.V. Nagar, Mini Bypass Road, Nellore City-5824004, SPSR Nellore District, AP

Date: 29.01.2025
Place: Nellore City

# దేవాలయ భూములు దళిత భూములు..?

### అధికారం ఉంటే అన్న ప్రతిపక్షం ఉంటే తమ్ముడు..ప్యాకేజీ నాయకుడు టార్గెట్..?

**పామిడి జనవరి 29 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి పేరుకుపోయిందని కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించారు కూటము ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా నియోజకవర్గాల్లో మంచి జరిగింది కానీ గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో కూటమి ప్రభుత్వం అధికారంలో అదేవిధంగా రాజకీయ వ్యవహారి జరుగుతుంటే అధికార పార్టీ నాయకులు గాని ఎమ్మెల్యే గాని జిల్లా అధ్యక్షుడు గాని ప్యాకేజీ నాయకుడు మాయమాటలకు పడిపోయి ఆయనకు వత్తాసు పలకడం చాలా విద్యురంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాల్లోకి వెళితే పామిడి పట్టణానికి చెందిన ఒక మాజీ ఎంపీటీసీ ఏకంగా రెండు ఎకరాలు పట్టా తెచ్చుకొని దళిత భూములు అతి తక్కువ ధరకు తీసుకొని వారికి ఆ ప్యాకేజీ నాయకుడు దేవుని మాన్యంలోనే ఇల్లు నిర్మించుకున్న అటు అధికార పార్టీ నాయకులు గానీ ఇటు అధికారులు గానీ అతనిపై చర్యలు తీసుకోకుండా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది అంతేకాదు సుమ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ కుమారుడు తో వ్యవహారం చేసుకొని ఆరోజు లబ్ది పొందడమే గాక గుమ్మనూరు జయరాం టికెట్టు కేటాయించినప్పుడు కూడా నాకేం సంబంధం లేదని వ్యవహరించాడు ఆ నాయకుడు మరలా ఇప్పుడు నాకే పెత్తనాలు కట్టారు అంతా నా ఇష్టం ఎవరైనా నా జోలికి వస్తే వారిపై దాడులు కూడా చేయించడానికి వెనుకాడనని గుసగుసలాడుతున్నారు ఏకంగా గత నెల రోజుల నుంచి ఆ నాయకుడు చెప్పిందే



వేదం నేను చెప్పిందే శాస్త్రం అనే విధంగా ఇస్తున్నారు ఆ నాయకుడు మాటలకు నలిగిపోతున్నారు ఎందుకంటే ఆ నాయకుడు మాత్రం చెప్పిందే వేదం లేకపోతే మీ పనులు జరగవు నా మాట జరుగుతుంది నేను చెప్పింది అన్ని జరిగాయి ఇంకెవరైనా నన్ను కాదని ఎవరికైనా నా మీద చెబితే నన్ను ఎవరు ఏమీ చేయలేరు నా ఇష్టం అన్నట్టు వివరిస్తున్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు అందరికీ మీకు అండగా ఉంటుంది అని ఐ టీడీపీ సభ్యులను మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నారా లోకేష్ ఆధ్వర్యంలో నడిచేవి ఈ మధ్యకాలంలో ఐటీడీపీ సభ్యులు కూడా ఊరికి ఏం చెప్పాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు పామిడి పట్టణం మండలంలో ఆ ప్యాకేజీ నాయకుడు హవా తగ్గించకపోతే రాబోయే రోజుల్లో అటు ఎమ్మెల్యే కి ఇటు పార్టీకి చెడ్డ పేరు తాడుమే గాక ఆ నాయకుడు ఎన్నికల కంటే ముందు జనసేన పార్టీ కార్యకర్తలను నాయకులను టార్గెట్ చేసి వారికి ఏమాత్రం పనులు లేకుండా చేయిస్తున్నారు ప్యాకేజీ నాయకుడికి మాత్రం జనసేన పార్టీ నాయకులైన కార్యకర్తలైన ఎవరికైనా పదవులు రావాలన్నా ఎవరికి చెప్పాలన్న నా అనుమతి ఉండాల్సింది అనే విధంగా యదేచ్ఛంగా చెప్పడం గమనార్హం ఏకంగా ఆ పార్టీ కార్యకర్తలు ఎక్కడున్నారు ఉంటే మా దగ్గర రమ్మని చెప్పడం చాలా విద్యురంగా ఉందని జనసేన కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ప్యాకేజీ నాయకుడు పేరుతో సహా జిల్లా పార్టీ కార్యాలయానికి కార్యాలయానికి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు ఎందుకంటే ఆ ప్యాకేజీ నాయకుడు పై నియోజకవర్గంలో ఎవరు కూడా చర్యలు తీసుకోకుండా వచ్చే శీర్షికలో ప్యాకేజీ నాయకుడు పేరు తో సహా ఆ నాయకుడు చేసిన అవినీతి చేసిన ప్యాకేజీ నాయకుడు పేరుతో ముద్రించమని సూర్య న్యూస్ కి కార్యకర్తలు తెలియజేశారు.

### జగన్ పాలనలో దేవాల తీసిన రాష్ట్రాన్ని

## గాడిలో పెట్టిన కూటమి ప్రభుత్వం

### ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 29 సూర్య న్యూస్** జగన్మోహన్ రెడ్డి హయాంలో దేవాల తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టింది కూటమి ప్రభుత్వం, అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,



మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ ప్రత్యేక ప్రసారం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత 5 ఏళ్ల పరిపాలనలో 10 లక్షల కోట్లు అప్పు చేసి, ఏడాదికి 71వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం లక్షా 40వేల కోట్లు ఉందన్నారు. జగన్ చేసిన అప్పులు, అవినీతి అక్రమాలు నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారి, ప్రజలపట్ల శాపంగా మారిందని చివరికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు.జగన్ ప్రభుత్వ బకాయిలు 1.40లక్షల కోట్లలో గడిచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు 22వేల కోట్లను చంద్రబాబు గారి ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు రూ.19,871.35 కోట్లు ఖర్చు చేసి తినేశారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని 8లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని, ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడు, టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం, చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్డులు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు.

### ఆంధ్రప్రదేశ్ ఈ సంక్షేమ సంఘం

## వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రహ్లాద్




**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 29 సూర్య న్యూస్** విజయవాడ డివిజన్ పరిధిలోని ఐలాపురం కోటలో బీసీ సంక్షేమ సంఘం మీటింగ్ లో జగ్గయ్యపేట నియోజక వర్గం నవాబ్ పేట గ్రామానికి చెందిన కోసూరి ప్రహ్లాద్ సామినేని ఉదయభాను ప్రియ శిష్యుడు అఖిల భారత బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అనుచరుడు యువకుడు ఉత్సాహవంతుడు కోసూరి ప్రహ్లాద్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### పది పరీక్షల్లో విద్యార్థులు100%

## ఉత్తీర్ణతను సాధించాలి

### డిఇఓ జనార్దన్ రెడ్డి

**రుద్రవరం జనవరి 29 సూర్య న్యూస్** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు త్వరలో జరగబోయే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభ ప్రార్థనలో ఆయన పాల్గొని విద్యార్థులకు సంబంధించిన హాజరు, ఉపాధ్యాయుల హాజరు




పట్టికలతో పాటు పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. అనంతరం పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయ బృందాన్ని ఆదేశించారు. విద్యార్థులు త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించి 100% ఉత్తీర్ణతను సాధించి ఉపాధ్యాయులకు కన్నవారికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ వీరరాఘవయ్య, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు సిబ్బంది ఉన్నారు.

### జనసేన కార్యకర్త శంకర్ కుటుంబానికి

## ఆర్థిక సాయం

### కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్

**సి.బెళగల్ జనవరి 29 సూర్య న్యూస్** సి.బెళగల్ మండలము పల్ దొడ్డి గ్రామంలో మరణించిన జనసేన కార్యకర్త శంకర్ కుటుంబానికి, జనసేన నియోజకవర్గ నాయకుడు




సంధ్య విక్రమ్ కుమార్ తన కార్యాలయంలో తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు యువరాజ్, మోనేష్, లక్ష్మన్న ,షాల్ బాషా , కృష్ణ బాబు , వెంకటేష్, జయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో

## మౌని అమావాస్య పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమలు

**గుంతకల్లు జనవరి 29 సూర్య న్యూస్** కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు మౌని అమావాస్య 100 సం"లకి ఒక్కసారి వస్తుంది ఈపవిత్రమైన రోజున ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు చేతుల మీదుగా నిత్య అన్న ప్రసాద వితరణలో ప్రత్యేకమైన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. పాలికి గ్రామానికి చెందిన రైతులు స్వామివారి ఆశీస్సులతో మంచి పంటలు వచ్చాయని కొత్త ధాన్యాలు స్వామి అమ్మవారికి వారు ముడుపులు చెల్లించడం జరిగినది. అనంతరం ఆలయ అర్చకులు నమస్కారం స్వాగతం భగవంతుడు ఒక్కడే అతడు సహకారుడు అతడే నారాయణుడు లక్ష్మీదేవి నారాయణ స్వామి వేరు కాదు అందుకే లక్ష్మీనారాయణ





స్వామిగా వ్యవహరింపబడుతాడు లక్ష్మి అష్టోత్తర స్తోత్రం చేయటం లక్ష్మీనారాయణ దర్శించి సేవించి ధ్యానించి పూజించిన వారికి మోక్ష ప్రాప్తి లభించి పునర్జన్మ రైతుల అవుతారని భక్తుల విశ్వాసం భక్తులను ఆ విష్ణువు లక్ష్మీ సమేత కొలువై ఉన్న పవిత్ర దేవస్థానాలలో కసాపురంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ఓ దర్శనీయ పవిత్ర ఆలయం లో అన్న ప్రసాదం వితరణలో అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యము కావాలని కోరుచున్నామని మురళి శివరత్న నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వామి ఆలయ అన్న ప్రసాద వితరణ సేవకులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయలేని సీఎం
# రాజీనామా చేయాలి

**వైసీపీ నేతల డిమాండ్**

**జగ్గయ్యపేట జనవరి29 సూర్య న్యూస్** ఎన్నికల వాగ్దానాలపై చేతులెత్తేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాజీనామా చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.పట్టణంలోని స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావే శంలో వైసీపీ నాయకులు మాట్లాడా రు. వైసీపీ నియోజకవర్గ



ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి 8 నెలలు అవుతుంది ఎంత సంపద సృష్టించారు 70 వేల కోట్ల అప్పు చేసారు సంపద సృష్టించడం అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు.జగన్ ఓడిపోవడానికి కారణం అతి మంచి అతి నిజాయితీ, మళ్లీ అదే జగన్ గెలవబోయేది కూడా మంచి నిజాయితీతోనే అన్నారు.ప్రజలను నమ్మించి తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఐదున్నర కోట్ల ప్రజల్ని చంద్రబాబు మోసం చేశాడని అన్నారు.హామీలు అమలు చేయలేని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్నారు.జగన్ పరిపాలనలో విద్యా, వైద్య,పారిశ్రామిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశారని ,దేశానికే ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలను అమలు చేసారని అన్నారు.రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ,పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడని విమర్శించారు.ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు తప్పకుండా అమలు చేయాలని, చేయలేకపోతే తప్పుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు,జిల్లా కార్యదర్శి నాగబాబు, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ బత్తుల రామారావు, తిరుమలగిరి దేవస్థానం డైరెక్టర్ వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు బద్దు నాయక్, కన్నమాల శామ్యూల్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహారెడ్డి,మన్నెప్పారావు, సర్పంచులు సూరిబాబు, నగేష్,, నాయ్యవాది శివరాత్రి పృథ్వీ, దివ్వెల రామారావు, గోగుల వెంకయ్య, గంగోలు వినోద్ కుమార్, గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న సేవలో టీడీపీ మహిళానేత సునీత



**జగ్గయ్యపేట జనవరి29 సూర్య న్యూస్ :** తిరుమలగిరి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని బుధవారం తెలుగునాడు అంగనవాడి, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రాలు,ప్రసాదం ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో బాలిక మిస్సైంగ్




**కొవ్వూరు జనవరి 29 సూర్య న్యూస్ :** బాలికను పెళ్లి చేసుకుంటానని కిడ్నాప్ చేసి లైంగిక వేధింపులకు పాల్పడిన డి. కిరణ్ కుమార్ పై పోక్సో కేసు నమోదు చేసినట్లు కొవ్వూరు ఎస్సై కే. శ్రీహరిరావు మంగళవారం తెలిపారుతూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం రూరల్ మండలంలో ఉన్న కడియానికి చెందిన ఫ్యామిలీ సంక్రాంతికి కొవ్వూరుకు వచ్చారు సొంతూరు వెళ్లే క్రమంలో 14 ఏళ్ల బాలిక మిస్సైంది తండ్రి ఫిర్యాదుతో పోలీసులు కేసునమోదు చేశారు బాలిక ఆచూకీ కనుగొని ఆమె తెలిపిన వివరాలతో యువకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పశు ఆరోగ్య శిబిరాలు

**దేవరపల్లి జనవరి 29 సూర్య న్యూస్** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామం లో పశు ఆరోగ్య శిబిరంను పశు సంవర్ధక శాఖ డాక్టర్ శామ్యూల్ అద్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువులకు గాలికుంటు వ్యాధి గొంతువాపు నివారణ పై అవగాహన కల్పించారు మరియు దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది



వ్యాధి నివారణ టీకాలు వెయ్యటం జరిగినిది ఈ కార్యక్రమం కు గ్రామ సర్పంచ్ కూచిపూడి బుల్లారావు మరియు గ్రామ నాయకులు, పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ ఉదయ్ కిరణ్ గ్రామ పశు సంవర్ధక సహాయకులు బి.శ్రీను,టి. దుర్గా ప్రసాద్ గ్రామ పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## తెగిపడిన హై టెన్షన్ విద్యుత్ వైర్లు
# మృతి చెందిన మూగ జీవాలు

**తాళ్ళపూడి జనవరి 29 సూర్య న్యూస్ :** మండలంలోని సురయ్యపేట గ్రామ పరిధిలోని 11 కేవీ ఎలక్ట్రికల్ వైర్లు తెగపడి ఒక గేదె మరియు మూడు ఆవులు మృతి చెందిన సంఘటన మంగళ వారం మధ్యాహ్నం చోటు చేసుకుంది ఈ సందర్భంగా సూరయ్యపేట గ్రామానికి చెందిన అడ్డ హరినాథ్ (చిన్న రాములు) చెప్పిన వివరాలు ప్రకారం గేదెలు, ఎద్దులు మరియు ఆవులే మా కుటుంబానికి జీవన ఆధారమని భోరుమని విలపించి దాదాపు 4



నుంచి 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు ఈ సందర్భంగా విద్యుత్ వైరు తెగి పడటంతో అక్కడికక్కడే నోరులేని జీవాలు మృతి చెందడంతో బాధితులు కన్నీరు విలపించడంతో అనంతరం విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి ఉన్నత అధికారులకు తెలియపరచి నష్టపరిహారాన్ని అందేలా చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ప్రమాదం ఎలా జరిగిందో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై టి రామకృష్ణ తెలిపారు అలాగే తాళ్లపూడి మండల ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని గమనించారు.

# ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ , హౌస్ కీపింగ్, స్కావెంజర్స్, నీ తొలగించడం అభివృద్ధా

## కోడూరు అభివృద్ధి పోరాట కమిటీ కన్వీనర్. పి జాన్ ప్రసాద్

**రైల్వే కోడూరు జనవరి 29సూర్య న్యూస్** ఏపీఎండీసీ సంస్థ అభివృద్ధికి ఇండ్లు,భూములు ఇస్తే, నిర్వాసితులైన, పదిమంది, ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్లోగత మూడు సంవత్సరాల నుండి స్కావెంజర్స్, హౌస్ కీపింగ్, కేర్ టేకర్,గార్డెన్, చైల్డ్ కేర్ ,మధ్యాహ్న భోజనం, తదితర పనులుపని చేస్తుంటే, కొత్తగా వచ్చిన తెలంగాణ సెటిలర్ ఉషోదయ, ఎడ్యుకేషన్ సొసైటీ ఎండి మహేష్ ఆదేశాలతో ఎటువంటి నోటీసు లేకుండా, మూడు నెలలుగా పని చేయించుకొని, జీతాలు అడిగితే,పనిలోకి అవసరం లేదు, పాతవారితో చేయించుకుంటావని చెప్పడం దుర్మార్గం ,అని కోడూరు అభివృద్ధి పోరాట కమిటీ, కన్వీనర్, పి.జాన్ ప్రసాద్ , శిబిరంలో జరుగుతున్న నిరాహార దీక్షలకు, మద్దతు ప్రకటించి, ఆయన మాట్లాడుతూ,కొత్త సంవత్సరం ఈనెల ఒకటి నుంచి డ్యూటీలకు రావద్దని, నోటి మాటలతో హెచ్ఎం రేవతి చెప్పడం జరిగిందన్నారు.ఎందుకు తొలగిస్తున్నారు, నోటీసు ఇవ్వలేదన్నారు. అభివృద్ధి అంటే, ఉద్యోగులు తొలగించడం అని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, గత ప్రభుత్వాలు ఇచ్చిన, ఉద్యోగాలు తొలగించి, నిరుద్యోగులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. కూడా చైర్మన్, రూపానంద రెడ్డి ,శాసనసభ్యులు అరవ శ్రీధర్ , వ్రాత మూలకంగా, ఏపీఎండిసి, మేనేజ్మెంట్ కి, కాంట్రాక్టర్ కి వారిని డ్యూటీ లోకి తీసుకొని, జీతం చెల్లించమని చెప్పడం జరిగింది అన్నారు. అయినా వారు లెక్క చేయలేదన్నారు. విధి లేని పరిస్థితుల్లో పరిస్థితుల్లోనే,




రోడ్డుపైన, 25 రోజులు నిరసన కార్యక్రమాలు చేశారని, గత మూడు రోజుల నుండి, రిలే దీక్షలు మండుటెండలో మహిళా కార్మికులు చేస్తున్నారు అన్నారు.గాంధీ పద్ధతిలో శాంతియుతంగా, ఎవరికి ఆటంకం లేకుండా, నిరాహార దీక్షలు చేస్తుంటే , శిబిరం, వేయకుండా ఓబులవారి పోలీసులుఅడ్డుకుంటున్నారన్నారు. శిబిరం వేస్తే కేసులు పెడతాం అని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యమా, లేక బ్రిటిష్ రాజ్య అర్థం కాలేదన్నారు. కేసులతో అరెస్టులతో ఉద్యమాల ఆపలేరన్నారు. గత కాంట్రాక్టర్ కి, ఎలా జీతాలు ఇచ్చారు. నేటి కాంట్రాక్టర్ జీతాలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. ఈ కాంట్రాక్టర్ గతంలో పిఎఫ్, ఈఎస్ఐ, కట్టకుండా, తన వాటా వేయకుండా స్వాహా చేశారన్నారు. దీనిపైన విచారణ జరపాలన్నారు. కాంట్రాక్ట్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు.ఏ నాంస్ ప్రకారం స్కూలు నడుపుతున్నారు చెప్పాలన్నారు. పాఠశాల ప్రారంభం రోజుటికి 500 మంది విద్యార్థులు ఉంటే, నేడు 1200 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి నెల 20 లక్షలు 500 మంది విద్యార్థులు ఉంటే, ఆపైన ప్రతి విద్యార్థికి పదివేలు రూపాయలు ఇస్తారని, నాన్ టీచింగ్ కి ఏపీ ఎం డి సి జీతాలు చెల్లిస్తుందన్నారు. టీచర్లకి కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. అందరికీ పిఎఫ్ పట్టలేదన్నారు, తన ఆటో మాత్రం వేయకుండా కార్మికులనుండే వసూలు చేస్తున్నారన్నారు.పాతవారి చేత తీసివేసిన వారి పని కూడా చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అలా చేస్తే ఓటి డబ్బులు కట్టించాలని డిమాండ్ చేశారు.తక్షణం వారిని విదులకు తీసుకోవాలని, మూడు నెలలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ నిరాహార దీక్షలో సంఘీభావంగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి, నాగిపోగు పెంచలయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల ప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, మండల నాయకులు కేశవులు పాల్గొన్నారు.బుధవారం దీక్షలో వర లక్ష్మి, చిట్టెమ్మ, గ్రేస్ అమ్మ, మిగతా బాధితులు పాల్గొన్నారు.

## పచ్చారు మేకల పల్లిలో ఉచిత కంటి పరీక్షలు





**యాడికి జనవరి 29 సూర్య న్యూస్ :** మండల పరిధి లోని పచ్చారు మేకల పల్లి గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలోభాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 38 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.4 గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. కార్యక్రమం లో అంగన్ వాడి టీచర్ జి .ఇందిర. యం.రామలక్ష్మి,ఆశా కార్య కర్త గంగా భవాని తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీ ద్వారా వ్యవసాయ డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ల గురించి తెలిపిన వ్యవసాయ అధికారి

**సి. బెళగల్ జనవరి 29 సూర్య న్యూస్** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి జీ మల్లేష్ కుమార్ బుధవారం పొలం



పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా సబ్సిడీ ద్వారా ప్రస్తుతం డ్రిప్పు, స్పిలింకర్లు జరుగుతుందని బోరు మరియు బావులు కలిగిన రైతులు తమ గ్రామంలోని రైతు సహాయ కేంద్ర ఇన్చార్జి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగినది. 5 ఎకరంలోపు కలిగిన రైతులకు 90 శాతం సబ్సిడీ



ద్వారా డ్రిప్పు పరికరాలు ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు.అదేవిధంగా రబీ సీజన్ నందు సాగు చేసినటువంటి పంటలకు కచ్చితంగా ఈ కేవైసీ వేలిముద్రలు వేయాలని రైతులకు తెలియజేశారు. రైతులు కందులు అమ్మదలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇంచార్జి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ప్రభుత్వం మద్దతు ధర 7550 చొప్పున ఒక క్వింటంనకు చెల్లిస్తుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏ ఈ ఓ హిమబిందు నీటి సంఘ ప్రెసిడెంట్ లక్ష్మన్న మరియు విహెచ్ఎ రాజు ఎం పి ఓ భాస్కర్ ,వెంకటేశ్వర్లు రైతు సోదరులు పాల్గొన్నారు.

## పుట్టకొండ లక్ష్మీ నరసింహ స్వామి వారి
# ఆధ్యయనోత్సవాలు ప్రారంభం

**పెదపూడి జనవరి29 సూర్య న్యూస్** పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో స్వయంభుగా వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ఈనెల 29 తేది బుధవారం నుండి ఫిబ్రవరి2 తేదీ ఆదివారం వరకు పగళ్ పత్తు, 2తేదిఆదివారం నుండి 6 తేదిగురువారం వరకు రాపత్తుగా అధ్యనోత్సవాలు తరువాత7వ తేదిశుక్రవారం నుండి 13వ తేది గురువారం వరకు శ్రీ లక్ష్మి నర సింహస్వామి వారి కళ్యాణ



మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతాయి అని ఆలయ అర్చకులుపిసపాటి గోపాలకృష్ణచార్యులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆలయ ఈవో వడ్డాది సత్తిబాబు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని కనుక యావన్మంది భక్తులు స్వామివారిని దర్శించి తరించవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు ఆలయ ధర్మకర్త అనంత గోపాలచార్యులు మాట్లాడుతూ వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని పుట్టకొండలక్ష్మీనరసింహస్వామి దేవాలయం మహిమాన్విత దేవాలయంగా పురాణాల్లో పేర్కొనబడిందని కనుక భక్తులందరూ భీష్మ ఏకాదశి రోజు జరుగు రథయాత్రలో పాల్గొని స్వామివారి దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు.

## మిరప పంటలో సస్యరక్షణకు
# శాస్త్రవేత్తల సూచనలు

**జగ్గయ్యపేట జనవరి29 సూర్య న్యూస్** గరికపాడు డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), వ్యవసాయ పరిశోధన స్థానం, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రామచంద్రుని పేట, తక్కెళ్ళపాడు గ్రామాల్లో బుధవారం మిర్చి పంట క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్శనలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కృష్ణంరాజు, ఉద్యానవన శాఖ



అధికారి పి బాలాజీ నాయక్ ,గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె అచ్యుత రాజు,కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ పిఎన్ శివప్రసాద్ (సేద్య విభాగము),డాక్టర్ ఐవెంకట్ రెడ్డి (విస్తరణ విభాగం), జగ్గయ్యపేట ఉద్యాన అధికారి వర్ధిని పాల్గొన్నారు.ఈ సందర్శనలో మిరప పంట లోని వడలు తెగులు ఉధృతిని గమనించి రైతులకు సూచనలు చేశారు. తెగులు రాక ముందే రైతు సోదరులు అవగాహన పెంచుకోవాలని శాస్త్రవేత్తలు మరియు అధికారులు సూచన మేరకే మిర్చి సాగులో తగు మెలకువలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ అధికారి బి అపర్ణ, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను....
# విడుదల చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ








**కాకినాడ బ్యూరో జనవరి 29సూర్య న్యూస్** సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు.యువత సమాజానికి ఆదర్శవంతంగా జీవించాలని ద్విచక్ర వాహనాలు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలనిఆధునిక సైబర్ నేరాల పట్ల అవగాహన మరియు రక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా అవగాహనతో ఉండాలి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పేర్కొన్నారు.

సూర్య
గురువారం 30 జనవరి, 2025

## ఇందుకూరుపేటలో 9వ తరగతి
# విద్యార్థి ఆత్మహత్య



**ఇందుకూరుపేట జనవరి 29 సూర్య న్యూస్** మండలం లో జగదేవి పేట ఆదిమ్మ సత్రంలోని 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన పేరుఅనంచోతి దుర్గ(14) ఇంట్లోనే బాత్రూంలో చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని పోస్టుమార్టంకు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈసంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించితోటి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్సై నాగార్జున రెడ్డి. మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

**పామిడి జనవరి 28 సూర్య న్యూస్** పట్టణంలో కాగితాల వీధిలో నివాసం ఉంటున్నటువంటి కామేశ్వరి అనే మహిళ మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా రక్తం పక్క ఉన్నది వైద్యం చేయాలంటే రక్తం అవసరం అని తెలిపారు వెంటనే పరమేశ్వర కుటుంబ సభ్యులు అభయ బ్లడ్ సమస్త వారిని సంప్రదించారు వెంటనే స్పందించిన సమస్త వారు ఓబులేష్ సంప్రదించారు వెంటనే స్పందించిన ఓబులేసు అంతపురం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి రక్తం అందించారు రక్తదానం చేస్తే ప్రాణాల్లో కాపాడుతామని తెలుసుకున్నాను అందుకోసమే రక్తదానం చేశానని తెలియజేశారు పరమేశ్వరి కుటుంబ సభ్యులు ఓబులేసుకు అభయ బ్లడ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## పంట పొలంలో ఉరేసుకున్న యువకుడు



**బుచ్చిరెడ్డిపాలెం జనవరి 29 సూర్య న్యూస్** బుచ్చి పట్టణం లో ని శాంతినగర్లో విషాదం చోటుచేసుకుంది. వైవిఆర్ లేఔట్ లో పంట పొలంలోని షెడ్ లో ఓ యువకుడు ఉరి వేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ సంతోష్ రెడ్డి సంఘటన స్థలం చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు పేరు ముజాహిద్ (20) సంఘం మండలం జెండా దిబ్బ వాసిగా గుర్తింపు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ఉత్తమ అవార్డులు అందుకున్న ఎమ్మార్వో, ఎస్.ఐ లకు
# అభినందన తెలిపిన టిడిపి నాయకులు

**ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా ఎమ్మార్వో యాడ్ల రాంబాబు**

**సంక్రాంతి ఉత్సవాలను తన సిబ్బందితో సజావుగా నిర్వహించిన సీ.ఐ విద్యాసాగర్**



**కొత్తపేట జనవరి 29 సూర్య న్యూస్ :** కొత్తపేటలో విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో, ఎస్సై లను కొత్తపేట మండల టిడిపి నాయకులు వారి కార్యాలయంలో ఇరువురిని కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతులను సన్మానించారు. వారు మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయిలో డా.బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు సంబంధించి ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా కొత్తపేట ఎమ్మార్వో గా పని చేస్తున్న యాడ్ల రాంబాబ విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రములో రాష్ట్ర ప్రదాన కార్య దర్శి శ్రీ విజయానంద్ వారి చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రము పొందారు. అదేవిధంగా కొత్తపేట పోలీస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కొత్తపేట ఎస్సై జి. సురేందర్ కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలోని ఉత్తమ ఎస్ఐగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతులు మీదుగా అవార్డు పొందడం కొత్తపేట ప్రజలకు గర్వకారణం అన్నారు. ఎందుకంటే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన సంక్రాంతి ప్రభల ఉత్సవాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో విధులు నిర్వర్తించిన పోలీస్ సిబ్బందికి కొత్తపేట ప్రజలు సహకరించడం సంబరాలను విజయవంతం చేయడమేనన్నారు. పండుగలకు ఎంతో బాధ్యతగా పోలీసులు వారి కుటుంబాలను వదిలి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని ఇందులో భాగంగానే కొత్తపేట ఎస్సై, మండల తాసిల్దార్ రావులపాలెం రూరల్ సీఐ వారికి అభినందలు తెలుగుదేశం పార్టీ తరఫున తెలపడం జరిగిందని వారు వివరించారు.రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ను కొత్తపేట మండల టిడిపి నాయకులు వారి కార్యాలయాల్లో వారిని కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్ బూసి జయలక్ష్మి భాస్కరరావు రెడ్డి రామకృష్ణ చోడపనీడి భాస్కరరావు కబుజు వెంకటేశ్వరరావు గుబ్బల మూర్తి దూనబోయిన ప్రదీప్ కడలి బీమా బయ్యే రాంబాబు కుడుపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోక్స్ కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

**మదనపల్లె జనవరి 29 సూర్య న్యూస్** మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన ఇద్దరిపై నేరం రుజువు కావడంతో చిత్తూరు పోక్సో కోర్టులో మదనపల్లె కు చెందిన ఇద్దరి యువకులకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. ఏపిపి శైలజ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లెకు చెందిన చరణ్, అహ్మద్ ఓ స్థానికంగా ఉన్న ఓ మైనర్ బాలికను 2022 ఫిబ్రవరి 22 లో కిడ్నాప్ చేశారు. అప్పటి 2టౌన్ పోలీసులు ఇరువురిపై పొక్సో కేసు నమోదు చేయగా, కేసు కోర్టులో విచారణ కొనసాగింది. నిధితులపై నేరం రుజువు కావడంతో పొక్సో కోర్టు న్యాయమూర్తి శాంతి దోషులకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అలాగే ఇద్దరికీ రూ. 4,000 రూపాయలు అపరాధం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నట్లు మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు, టూ టౌన్ సీఐ రామచంద్ర లు మీడియాకు తెలిపారు.



# దుర్గారావుని పరామర్శించిన ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి

**తాళ్లపూడి జనవరి 29 సూర్య న్యూస్ :** ఇటీవల మాతృ వియోగం పొందిన ఏపీటీఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమన్వయ కర్త దున్నా దుర్గారావుని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ బుధవారం పైడిమెట్టలో దుర్గారావు గృహానికి విచ్చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా డా.నాగరాజు మాట్లాడుతూ దుర్గారావు తల్లి వీరమ్మ గారు వయసు రీత్యా అకాల మరణం చెందడం పట్ల ఎం ఆర్ పి ఎస్ జాతీయ కమిటీ పక్షముగా తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు దుర్గారావు ఎం ఆర్ పి ఎస్ కు ఉద్యోగుల పక్షముగా కొవ్వూరు నియోజక వర్గంలో చేస్తున్న కృషికి ధన్యవాదములు తెలిపారు తల్లిని కోల్పోయిన దుర్గారావు కుటుంబానికి ఎం ఆర్ పి ఎస్ శ్రేణులు అన్ని వేళలా అండగా ఉంటాయని అన్నారు. ఇలాంటి ఎంతో మంది తల్లులు అందించిన దుర్గారావు లాంటి బిడ్డల వల్ల ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం ఇంకా బలపడుతూ , సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ ఉందని అన్నారు ఈ సందర్భంగా కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి పైడిమెట్ట నుండి కొవ్వూరు నియోజకవర్గం నుండి అధికసంఖ్యలో మాదిగ బిడ్డలు హాజరు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్ మాదిగ, ముప్పిడి దానియేలు మాదిగ, గెడ్డం గణేష్, కొల్లి చినబాబు, గెడ్డం రాజు, తాళ్లపూడి అధ్యక్షులు బాబీ తదితరులు ఉన్నారు.





## ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంచుకోండి

**కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**కడప జనవరి 29 సూర్య న్యూస్:** పోలీస్ అధికారులు సిబ్బంది తమ విధుల్లో విని యోగిస్తున్న ఆయుధాల పనితీ రుపై పరిజ్ఞానం పెంపొందిం చుకోవాలని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు , జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కడప నగర శివారులోని ఫైరింగ్ రేంజ్ లో ఏ ఆర్ పోలీస్ సిబ్బందికి,మొబిలేజేషన్లో భాగంగా ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఎస్పీ పాల్గొని ఫైరింగ్ సాధన చేశారు, వజ్ర వాహనం నుంచి గ్యాస్ సెల్స్ ఫైరింగ్ చేసి పరిశీలించారు.

## పులివెందుల పర్యటనకు వచ్చిన
# కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

**ఘనస్వాగతం పలికిన పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల జనవరి 29 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి బుధవారం పులివెందుల పర్యటనకు వచ్చిన కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మరియు వేంపల్లె మండల టీడీపీ కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి స్వాగతం పలికారు తదనంతరం కడపజిల్లా కలెక్టర్ తో కలిసి వేంపల్లె రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వేంపల్లెలో రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## పశు వైద్య శిబిరాలు రైతులందరూ
# సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా టిడిపి అధ్యక్షులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్**

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట/ జనవరి 29సూర్య న్యూస్** ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట మండలం పశు వైద్య అధికారి డాక్టర్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యోతుల నవీన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సూర్య ప్రకాష్ రావు పాల్గొని పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువులు ఉన్న ప్రతి ఒక్క రైతు పశువులు ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడానికి ఈ వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని పశువులకు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన సూచనలు సలహాలు మందులు పశువైద్యులు అందిస్తారని ప్రతి రైతు ఈ సదావకాశాన్ని వినియోగించుకుంటారని ఇందుకోసం పశువులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు పశువుల పోషణకు అణువుగా ప్రభుత్వం గోశాల నిర్మాణం చేపట్టిందని పశువైద్య శిబిరాలను గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల ఆంజనేయులు, పోట్రూరాముడు, బొడ్డు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.






## ఎన్ ఎఫ్ ఎచ్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు
# పుస్తకాల పంపిణీ - సీఐ రవి కుమార్

**మహబూబాబాద్ జనవరి 29 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని కొత్తగూడెం పంచాయతీ పరిధిలో మండల ప్రాథమికోన్నత పాఠశాల నందు బుధవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను సీఐ రవి కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఉపాధ్యాయులు చిరంజీవి,ఎస్సై తిరుపతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## పాలకు గిట్టుబాటు ధర కల్పించి రేషన్ విధానాన్ని
# రద్దు చేయాలని వినతి

**కాకినాడ బ్యూరో జనవరి 29సూర్య న్యూస్** పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి విశాఖ డైరీని అభివృద్ధి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రాల అప్పారావు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి చంద్రరావులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి జిల్లా పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డైరీ లో పాలు పోస్తున్న పాల రైతులకు ఆవు పాలకు లీటరుకు రెండున్నర నుండి మూడు, నాలుగు రూపాయలు తగ్గించడం దారుణమన్నారు. పాలకు రేషన్ విధానం ప్రవేశపెట్టడం అంటే రైతు ఎన్ని లీటర్ల పాలు పోస్తే అన్ని లీటర్లు తీసుకోకుండా తిరిగి వెనక్కి ఇచ్చే విధానం వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అందువల్ల రేషన్ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే రేషన్ విధానాన్ని రద్దు చేసి రైతులు ఎన్ని లీటర్ల పాలు పోస్తే అన్ని లీటర్ల పాలను తీసుకోవాలని పశువులను కొనుగోలు చేయాలంటే లక్షలలో ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. అదే విధంగా పశువులకు దాణ తదితర ఆహారాన్ని సమకూర్చాలని ఇది చాలా ఖర్చుతో కూడుకొని ఉండటం వల్ల పాలకు గిట్టుబాటు ధర కల్పించి పాల రైతులను ఆదుకోవాలని అప్పారావు, నాగేశ్వరరావు, చంద్రరావులు ప్రభుత్వాన్ని జేసీకి విజ్ఞప్తి చేశారు.



## కూరగాయలు పాలు గుడ్లు, చికెన్ సరఫరాకు
# టెండర్ ప్రక్రియ ప్రారంభం


**రైల్వే కోడూరు జనవరి 29సూర్య న్యూస్** మండలం లో మంగంపేట అగ్రహారం వద్ద ఉన్న అనంత రాజంపేట గిరిజన బాలికల పాఠశాలకు కూరగాయలు పాలు గుడ్లు చికెన్ సరపర చేయుటకు టెండర్లు పిలవడం జరుగుతుంది 30/1/ 2025 నుండి 2/2/ 2025 వరకు ఆసక్తి గలవారు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాయ్స్ ప్రిన్సిపల్ సందు పాల్ పేరు మీద 1500 డీడీ తీసి దరఖాస్తు చేసుకోగలరని 4/2/ 2025వ తేదీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ సమక్షంలో తక్కువ ధరకు దరఖాస్తు చేసుకున్న వారికి టెండర్ అందజేయడం జరుగుతుందన్నారు టెండర్ దరఖాస్తు వివరాలకు 944 11 6908, 703236 55 96 నంబర్లను సంప్రదించాలన్నారు.



# అప్పులు తెచ్చారు రాష్ట్రానికి తిప్పలు మిగిల్చారు

**జగన్ పాలనపై ఎమ్మెల్యే తాతయ్య విమర్శనాస్త్రాలు**

**జగ్గయ్యపేట జనవరి29 సూర్య న్యూస్** జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విమర్శించారు.బుధవారం ఎమ్మెల్యే తన నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ 10 లక్షల కోట్లు.ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదని అన్నారు.ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని అన్నారు.గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ. 22 వేల కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు.ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి రూ. 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. భూ కేటా యింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి వడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గుండెకాయ లాంటి సచివా లయాన్ని కూడా తాకట్టు పెట్టారన్నారు. టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారు అన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కిలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, మన్నె భాస్కరరావు, వంకాయలపాటి బ్రహ్మం, వంకాయలపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

### ఎంపీడీవో నగేష్ కుమారి

**విడవలూరు జనవరి 29 సూర్య న్యూస్** సబ్సిడీ రుణాలకు నిరుద్యోగ యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఓబి ఎంఎం ఎస్ అప్లికేషన్స్ ఆన్లైన్లో అప్లై చేసుకున్నందుకు జనవరి 30 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. వివిధ కార్పొరేషన్ ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయనున్నట్లు అని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఉరి వేసుకొని రెవెన్యూ ఉద్యోగి ఆత్మహత్య

**బుక్కరాయసముద్రం జనవరి 29 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం మండలంలోని దయ్యాలకుంటపల్లి గ్రామ సమీపంలో నరసమ్మ గుడి దగ్గర ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కళ్యాణదుర్గం డిఆర్ఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మీ ప్రతాప్ రెడ్డి (45) ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇతడు గౌటుకూరు గ్రామంలో కృష్ణవేణి నీ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం ఒక కుమారుడు ఒక కుమార్తె, అనారోగ్యం కారణాల వల్ల భార్య చనిపోయింది.



తరువాత చెల్లెలి కూతురు శ్రీవాణినీ రెండవ పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె సంతానం. మొదటి భార్య కృష్ణవేణి కుటుంబ సభ్యులు లక్ష్మీ ప్రతాప్ రెడ్డి దగ్గరికి వెళ్లి పిల్లలకు ఆస్తి రాసించాలని గొడవపడ్డారు. లక్ష్మీ ప్రతాప్ రెడ్డి ఆస్తి రాసీ ఇవ్వకపోవడంతో నువ్వు చనిపోతే కానీ పిల్లలకైనా ఆస్తి దక్కుతుందని గొడవపడ్డారు. ఆ మాటలు వినడంతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్య లేక ఆత్మహత్య అన్న కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

# సామాజిక తనిఖీ ప్రజావేదిక


### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ జనవరి 29 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబడిన పనుల సోషల్ ఆడిట్ 14 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మండల ప్రజా పరిషత్తు మిర్యాలగూడ కార్యాలయం ఆవరణలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పారదర్శకత పాటించాలి అని తెలిపినారు. కూలీలకు అందరికీ పనులు కలిపించి అందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చేలా చూడగలరు అని తెలిపినారు. నవీన్ కుమార్ అదనపు ప్రాజెక్టు అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయం నల్గొండ జిల్లా, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏపీవో కళావతి, విజిలెన్స్ అధికారి వేణుగోపాల్ రావు, గౌతమి ఏవివో, బాలకృష్ణ ఏ పి డి, చారి క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్, సాంబశివచారి ఎస్ఆర్పి డిఆర్పీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం కమాండ్ ఏరియా అయినప్పటికీ మూడు లక్షల పైగా కూలీలకు పని కల్పించినందుకు అభినందించినారు. సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీలలో భాగంగా మస్టర్లలో కొట్టివేతలు లేకుండా హాజరు వేయాలని ఉపాధి హామీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు తరచుగా క్షేత్రస్థాయి పనులను సందర్శించాలని కూలీల హాజరును పర్యవేక్షించాలని చిన్న చిన్న పొరపాటు జరగకుండా చూడాలని తెలిపారు.



# శివయ్య సేవలో పద్మశ్రీ సుభాష్ పాలేకర్

**శ్రీకాళహస్తి జనవరి 29సూర్య న్యూస్** జ్ఞానప్ర సూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీకే దక్షిణ భారత సాధకుడు విజయరామ్ జీ, ఎస్వీయూ ఎన్ఎస్ఎస్, మీడియా కో-ఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ, డాక్టర్ గంగాధర్, ఏరియా హాస్పిటల్ మాజీ చైర్మన్ రామకృష్ణ, రామ్ జీ పాల్గొన్నారు.



# మహిళ అనుమానాస్పదపు మృతి

**బిక్కవోలు జనవరి 29 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో మహిళ తెల్లవారుజామున వాకింగ్ అని వెళ్లి తను పనిచేసే సంచులు తయారీ గోదాంలో మరణించి ఉండటం వివాదాస్పదంగా మారింది వివరాల్లోకి వెళితే కురుపూడి లలితేశ్వరి 33 స్వగ్రామం పందలపాక పెళ్లయిన తర్వాత పందలపాకు లోనే ఉంటూ రొంగల శ్రీనివాస్ కి చెందిన సంచుల తయారీ గోదాంలో గుమస్తాగా ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు అయితే బుధవారం తెల్లవారుజామున వాకింగ్ అని వెళ్లి ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడం ఇంతలో గోదాం తెరవడానికి వచ్చిన యజమాని రొంగల శ్రీనివాస్ కింద పడి ఉన్న మహిళను చూసి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా అప్పటికే మృతి చెందినట్లు ఉండడం ముఖంపై గాయాలు చుట్టూ రక్తపు మరకలు ఉండడంతో వెంటనే కుటుంబ సభ్యులు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు అందుకున్న ఎస్సై రవిచంద్ర కుమార్ సీఐ సుమంత్ పర్యవేక్షణలో ప్రాథమిక దర్యాప్తులో భాగంగా డాగ్ స్క్వాడ్ మరియు క్రైమ్ టీం ని రప్పించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ మరణాన్ని అనుమానాస్పదకు మృతిగా కేసు నమోదు చేయడం జరిగిందని శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ సుమంత్ తెలిపారు.



# కిషోర బాలికల సంరక్షణకు కృషి చేయాలి : సిడిపిఓ గజలక్ష్మి

**రావులపాలెం జనవరి 29సూర్య న్యూస్** కిషోర బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం చేకూరే విధంగా గ్రామ స్థాయి కమిటీల సభ్యులు కృషి చేయాలని ఐసిడిఎస్ కొత్తపేట సి.డి.పి.ఓ ఏ.గజలక్ష్మి సూచించారు. రావులపాలెం మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం గజలక్ష్మి అధ్యక్షతన కిషోరి వికాసం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ గ్రామ స్థాయి కమిటీలకు శిక్షణ ఇచ్చారు. 11 నుంచి 18 ఏళ్ళ లోపు బాల బాలికలకు, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నైపుణ్య ఉపాది, ఆత్మరక్షణ, లింగ వివక్షత, వ్యక్తిగత ఋతు శ్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్య వివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.




గజలక్ష్మి మాట్లాడుతూ గ్రామ స్థాయి కమిటీలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు, జి.ఎం.ఎస్.కేలు సభ్యులుగా ఉంటారన్నారు. ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కిషోర బాలికలకు గ్రామ స్థాయి కమిటీల ద్వారా పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, ఊబలంక పి.హెచ్.సి వైద్యాధికారులు కె.స్వాతి, శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ టి.గంగావతి, పి.శేషారత్నం , ఎస్.రాజారావు, వి.ఎస్.ఆర్.లక్ష్మి, కె.ఎస్. కృష్ణకాంత్, వై.హిమశ్రీ, జి.నాగ సత్యవేణి, ఎస్.కె.ఫాతిమా బేగం, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధుడుకి శ్రద్ధాంజలి

### కర్మక్రియలకు హాజరైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు 29 సూర్య న్యూస్** చిన్నగొట్టిగల్లు మండలం తిప్పిరెడ్డి గారి పల్లి పంచాయతీ కోడెకంభంవారిపల్లికి చెందిన శతాధిక వృద్ధుడు రెడ్డెప్పరెడ్డి (104) కర్మక్రియలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సింగల్ విండో ప్రెసిడెంట్ రెడ్డిస్ ఫర్ రెడ్డి బుధవారం హాజరయ్యారు. ముందుగా రెడ్డెప్పరెడ్డి చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబం సభ్యులను ఓదార్చుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మనిషి జీవితం వందేళ్లు దాటి జీవించడం చాలా కష్టతరమైనందున రెడ్డెప్పరెడ్డి బ్రతికి వున్నంత కాలం ఆయన ఆహారపు అలవాట్లు, మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రెడ్డెప్పరెడ్డికి నలుగురు కుమారు లు భాస్కర్ రెడ్డి చిన్నగొట్టిగల్లు సర్పంచిగా మరియు రఘునాథరెడ్డి వైసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చురుకైన పాత్ర పోషించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు నేను ఉన్నానంటూ భరోసా కల్పిస్తారన్నారు. వారంతా కూడా రాజకీయంగా కాస్త పలుకుబడి కలిగియుండటంతో శతాధిక వృద్ధుడు రెడ్డెప్పరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించేందుకై చుట్టు ప్రక్కల గ్రామాల నుంచే కాకుండా పక్క మండలాల నుంచి కూడా పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూపాల్ మోహన కొండారెడ్డి పల్లంసుబ్రమణ్యం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా పురం వైయస్సార్సీపీ ఇంచార్జి

# దీపికవేణు రెడ్డి పెళ్లిరోజు వేడుకలు

**హిందూపురం జనవరి 29 సూర్య న్యూస్** స్థానిక వైయస్అర్ సీపీ పార్టీ ఇంచార్జి దీపికవేణురెడ్డి పెళ్లిరోజు సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా అభిమానులు కార్యకర్తలనడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు నాయకులు తమదైన శైలిలో పూలమాలలో, పుష్పగుచ్ఛాలు, శాలువలతో సన్మానం చేసి మిఠాయిలు పంచుకొనిదంపతులు దీపికా వేణు రెడ్డిలకుపెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజువేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6 హామీలను

# అమలు చేయాలి

### వైసీపీ పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి


**ప్రొద్దుటూరు జనవరి 29 సూర్య న్యూస్** సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను, అదేవిధంగా టీడీపీ నాయకులు ప్రొద్దుటూరులో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి సూపర్ 6 హామీలే గెలిపించాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు ఇవ్వలేక జగన్ మోహన్ రెడ్డిపై నిందలు చేస్తున్నారన్నారు. సంక్షేమం, ప్రజలకు వ ప్రతిపక్షంగా నిలదీస్తూ ఉంటామన్నారు. పథకాల అనులులో ప్రజలలో అనిశ్చితి నెలకొందని, కూటమి అధికారంలోకి వచ్చాక అరాచకాలను అరికడతాం అని దూట ఇది మరిచారన్నారు. పథకాల అనులు గురించి ప్రజలకు తెలియజేయాలని, ప్రొద్దుటూరులోని జార్జ్ క్లబ్ నందు జూదం యదేచ్చిగా నడుస్తోందని దాని పల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నా ఇకపై వ్యక్తిగత విమర్శలు వద్దని, ప్రజా సనుస్యలపై పోరాడదాం అని అన్నారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

### భాకరాపేట ఎస్సై రాఘువేంద్ర

**చిన్నగొట్టిగల్లు 29 సూర్య న్యూస్** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు భాకరాపేట పోలీస్ స్టేషన్ పిఎస్ పరిధిలో మందుబాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని భాకరాపేట ఎస్సై రాఘువేంద్ర తెలిపారు. అంతేకాకుండా దీందార్ పల్లి పంచాయతీ మెట్ట మరియు గాండ్లపల్లి దగ్గర ఓపెన్ బుకింగ్ ప్రదేశాలలో పీచ్ మొక్కలు తొలగించారు కావున మందుబాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని భాకరాపేట ఎస్సై రాఘువేంద్ర తెలిపారు.




# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**మహానంది జనవరి 29 సూర్య న్యూస్** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆంగ్రు డిఎస్ఏ డాక్టర్ జి. కరుణ సాగర్ పేర్కొన్నారు. బుధవారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో ఆంగ్రు పాలటెక్నిక్ క్రీడలు ఘనంగా ప్రారంభించారు. మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగ్రు పాలిటెక్నిక్ డైరెక్టర్ డా. ఎన్.సీ. వెంకటేశ్వర్లు, ఏడిఆర్ డా. ఎం. జాన్సన్, మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ హెడ్ అంగ్రు రవికాంత్ రెడ్డి, ఆఫీసర్ ఇంచార్జ్ ఆఫ్ స్టూడెంట్ ఆక్టివిటీస్ డాక్టర్. ఎల్ వి విజయభాస్కర్ పాల్గొన్నారు. ఆంగ్రు డిఎస్ఏ డాక్టర్ జి. కరుణ సాగర్ మాట్లాడుతూ. క్రీడలు శారీరక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, మానసిక దృఢత్వాన్ని, సమయానుసారం నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కూడా పెంచుతాయన్నారు. ప్రతి క్రీడలో సవాళ్లు, ఒప్పందాలు ఉంటాయని, అవి విజయం, ఓటమి ద్వారా జీవితానికి ఎంతో విలువైన పాఠాలను నేర్పిస్తాయన్నారు. పోటీ తత్వాన్ని, క్రీడా స్ఫూర్తి ప్రదర్శించడం, వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ఈ క్రీడోత్సవాలలో 20 పాలిటెక్నిక్ కళాశాలల నుండి పాల్గొంటున్న,ప్రతి విద్యార్థికి నా శుభాకాంక్షలు అని తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.వి. జయలక్ష్మి మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు కూడా అంతే ముఖ్యం అని,శారీరకంగా దృఢంగా ఉండడానికి, ఆరోగ్యం కోసం, ఎదుగుదల కోసం ఆటలు శారీరక వ్యాయామంగా పనిచేస్తాయన్నారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన యూనివర్సిటీకి మనఃపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, నాన్-టెచింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.






### ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో

# ఘనంగా భారతీయ పత్రికా దినోత్సవం

### సీనియర్ జర్నలిస్టు లను ఘనంగా సత్కరించిన ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ప్రజా ప్రతినిధులు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 29 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా సమాజం లో అవినీతి, అక్రమాలపై నిత్య పోరాట యోధులు జర్నలిస్టులని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. అక్షరాలు అనే నిప్పు కణికలు ఎక్కు పెట్టి అప్రతిహతంగా పని చేస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవడం ప్రజా ప్రతినిధులు గా తమ బాధ్యత అని తెలిపారు. ప్రింట్ జర్నలిజానికి నాంది పలికిన రోజుగా భారతీయ వార్తా పత్రికల దినోత్సవం జనవరి 29 న జరుగుతుంది. ఈ నేపథ్యంలో భారతీయ వార్తా పత్రికా దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం లో సీనియర్ జర్నలిస్టులకు ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముందుగా అక్షర యోధుడు ఈనాడు సంస్థల అధినేత స్వర్గీయ చెరుకూరి రామోజీరావు చిత్ర పటానికి ఘన నివాళి అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ లు మన్నే నాగేశ్వరరావు (ఉదయ తార) , గిరి కుమార్ (ఈనాడు ), రామారావు (ఆంధ్ర జ్యోతి ), దేవిడ్ ( ఆంధ్ర ప్రభ ) రిపోర్టర్ లను ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతి నిధులు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం లో అక్షరాలు ఆయుధాలు గా మలిచి ఉద్యమ కారుల గొంతుకలను సమాజానికి చేరవేసిన వార్తా పత్రికలు స్వాతంత్ర సమరం లో కీలకంగా పని చేసినట్లు గుర్తు చేశారు. భారతీయ వార్తాపత్రిక దినోత్సవం అనేది భారతదేశంలోని ప్రింట్ మీడియా గొప్పతనం ప్రాముఖ్యత కు నిదర్శనంగా దేశంలో వార్తాపత్రిక యొక్క మొదటి ప్రచురణను గౌరవిస్తూ భారతీయ వార్త పత్రిక దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ప్రజల అభిప్రాయాన్ని రూపొందించడంలో మరియు అక్షరాస్యతను ప్రోత్సహించడంలో వార్తాపత్రికలు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి భారతీయ వార్తాపత్రిక దినోత్సవం అంకితం చేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జర్నలిస్ట్ ల సన్మాన సభ కార్యక్రమం లో ఎంపిడిఓ సునీత శర్మ,కేతనకొండ గ్రామ సర్పంచ్ నళిని ఆశాలత, జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవ మాత, చిలుకూరు గ్రామ సర్పంచ్, ఎంపిటిసి లు, జర్నలిస్టు లు పాల్గొన్నారు.





సూర్య
గురువారం 30 జనవరి, 2025

## బాలకృష్ణకు పద్మభూషణ్ రావడంతో
# తెలుగు తమ్ముళ్లు సంబరాలు

**పుట్టపర్తి :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం పట్ల తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సత్తెమ్మ గుడి



సర్కిల్ లో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో బాలకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ బాలకృష్ణ అటు నటనలోనూ ఇటు రాజకీయంగానే గాక సామాజిక సేవలు అందిస్తున్నందుకు పద్మభూషణ్ రావడం హర్షం వెలిబుచ్చుతున్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎందరికో ప్రాణాలు నిలబెట్టారన్నారు. అలాంటి మానవతావారికి తగిన గుర్తింపురావడం సంతోషకర మన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమినేని కృష్ణప్ప, ఆరవ వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు, నాయకులు రామప్ప, శ్రీనివాసులు, చిన్న వెంకట రాముడు, రాజప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి సమాచార్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన
# శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి :** 'పుట్టపర్తి సమాచార్ దినపత్రిక 2025 క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సమాచార్ దినపత్రిక ఎడిటర్ గోగుల చక్రపాణి, అనంతభూమి ఎడిటర్ కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, 99 టీవీ ఛానల్ పుట్టపర్తి రిపోర్టర్ ఇడగుట్టు రవిశంకర్ పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపన ద్వారా
# ఆర్థిక ప్రగతి

**జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**

**పుట్టపర్తి :** జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్



లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వపరంగా చేయూత నివ్వాల్సిందిగా సూచించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు చేయాలన్నారు. అర్హులైన ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ ఓసి మరియు మహిళలకు ప్రభుత్వ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించి ఉత్పత్తి మరియు సేవారంగం పరిశ్రమల స్థాపనకు సంబంధించి వీలైనంతగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా సుష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన



కొరకు (ఎం ఎస్ ఎం ఈ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి పొందే విధంగా వారిని చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుతం సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాల పరిశ్రమల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులు మరియు ఆమోదం పొందిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నిర్దిష్ట గడువు వరకు వేచి చూడకుండా సత్వరమే ప్రభుత్వ నిబంధన మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిఎంఈజీపి పథకం కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే బ్యాంకులకు పంపాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్న ఎమ్మెస్ సర్వేలను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడి, విద్యుత్తు, వడ్డీ రాయితీ లకు 12 క్లైములకు సంబంధించి రూ. 40 లక్షలు జిల్లా కలెక్టర్ సమావేశంలో మంజూరు చేశారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా ఆర్థిక ప్రగతి కి దోహదపడాలన్నారు. అలాగే పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని కలెక్టర్ తెలిపారు. అదే స్ఫూర్తితో జిల్లా లో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింతగా పటిష్టం చేయాలని కలెక్టర్ తెలిపారు. మరి ముఖ్యంగా కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగుదాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు కూడా తమవంతుగా పూర్తి సహకారాన్ని అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో పరిశ్రమ స్థాపనకు సంబంధించి ఇంకా ఏమైనా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లయితే వాటిని కూడా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 14 పరిశ్రమల స్థాపనకు సంబంధించి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ శాఖలు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పీఎంఈజీపి ద్వారా జిల్లాకు కేటాయించిన 72 క్లైమ్ లు లక్ష్యం కాగా ఇందులో అదనంగా 16 క్లైమ్ లు రావడం పై జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, ఐపీఓ సంజీవరాజు, డిపిఓ సమత, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, ఎల్ డి ఎం రమణ కుమార్, నాబార్డ్ ఏజీఎం అనురాధ, ఏపీ ఎఫ్ ఎఫ్ సి ప్రకాష్, డిక్కీ జోనల్ ప్రెసిడెంట్ కోలా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది

**ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించింది...రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**








**నంద్యాల జనవరి 29 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యత నిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యా రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో కంచికచర్ల
# తహశీల్దార్ జాహ్నవి రెడ్డి







**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 29 సూర్య న్యూస్** కంచికచర్ల మండలం పరిటాలకు రైతు పొలం అడంగల్ తప్పు సరి చేయడం కోసం గ్రామానికి చెందిన కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు ను లక్ష డిమాండ్ చేసిన తహశీల్దార్.30 వేలకు పాసు పుస్తకాలు జారీకి బేరం కుదుర్చుకున్నారు ఏసిబి డిఎస్పీ కిశోర్ బాబు.30 వేలు లంచం తీసుకుంటుం డగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాం డిఎస్పీ కిశోర్ బాబు,తహశీల్దార్ జాహ్నవి, విఆర్ఓ రామారావు ను జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు డిఎస్పీ కిషోర్ బాబు తెలిపారు.

# త్వరలోనే అక్రెడిటేషన్ల జీవో..!

**మంత్రి కొలుసు పార్థసారథి హామీ..!... మంత్రితో ఏపీయుడబ్ల్యుజే భేటీ..!**

**అమరావతి జనవరి 29 సూర్య న్యూస్** అక్రెడిటేషన్ల జీవోపై కసరత్తు పూర్త య్యిందని , త్వరలోనే జీవో విడుదల చేసి సకాలంలోనే అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని సమాచార





పౌర సంబంధాలు, గృహని ర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర సచి వాలయంలో తనను కలిసిన ఎ.పి. యు.డబ్ల్యు.జే. ప్రతినిధి బృందానికి మంత్రి ఆమేరకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన బృందంలో ఏ.పీ.యు. డబ్ల్యు.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి .సుబ్బారావు , ఐజేయూ జాతీయకార్యదర్శి డి.సోమసు ందర్ , యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి. సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు. అక్రెడిటేషన్ల సంఖ్యను కుదించడం కోసం గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలను తొలగించి , అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు దక్కేటట్లు చూడాలని యూనియన్ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో అక్రెడిటేషన్ కమిటీలకు గతంలో ఉన్న విచక్షణాధికారాలను పునరుద్ధరించాలని, అక్రెడిటేషన్ల జీవో విడుదలలో జాప్యం లేకుండా చూడాలని , ఏపీయుడబ్ల్యుజే ప్రతినిధి బృందం కోరింది. మంత్రి కొలుసు పార్థసారధి యూనియన్ నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు.జీవో పై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల అవుతుందని, అర్హులందరికీ అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.అనిత తో కూడా యూనియన్ నాయకులు భేటీ అయ్యారు.

# కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలి

**పుట్టపర్తి క్రైమ్ :** పెండింగ్ కేసుల లో దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు గ్రామాలకు వెళ్లి పల్లెనిద్రలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ వీ రత్న సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐ లతో జిల్లాలోని ముఖ్యమైన కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, మర్డర్, చోరీల గురించి జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఇప్పటికే ముద్దాయిలు అరెస్ట్ అయిన కేసులలో త్వరిత గతిన ఛార్జ్ షీట్ దాఖలు చేసి, భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చే ఫిర్యాదల పై విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రతిరోజు వాహనాలు తనిఖీలు చేపట్టాలని బోర్డర్ చెక్ పోస్ట్ లలో బయట నుండి ఎటువంటి వాహనాలు వస్తున్నాయి, ఎవరెవరు వస్తున్నారు అన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలిని, గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎటువంటి తగాదాలు, నేరాలు జరగకుండా చూడాల న్నారు.పాఠశాలను, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి కేంద్రకరించి, గ్యాంబ్లింగ్ మట్కా శిబిరాల పైన,తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు.రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్బిసిఐ శ్రీనివాసులు, సైబర్ సెల్ సీఐ తిమ్మా రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ , ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో ఏ గ్రామంలో కూడా...
# తాగునీటి సమస్య రానివ్వొద్దు

**సమస్యాత్మక గ్రామాలు గుర్తించి.. ఇప్పటి నుంచే చర్యలు తీసుకోండి**

**ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**క్యాంపు కార్యాలయంలో తాగునీటి సరఫరాపై సమీక్ష**

**గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ తాగునీరు అందించే అంశంపై చర్చ**

**అనంతపురం :** వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదే శించారు. అనంతపురం లోని క్యాంప్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఆర్.డబ్ల్యు. ఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగా నపల్లి మండలాల్లో తాగునీటి సరఫరా గురించి చర్చించారు. ఈ మూడు మండలాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందా అని ఆరా తీశారు. అయితే అధికారులు ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. అక్కడ గ్రామస్థుల అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బోర్లలో నీరు తగ్గితే.. వాటిని మరింత లోతుగా తవ్వే విధంగా చూస్తామన్నారు. రైతుల పొలాల నుంచి సరఫరా చేసే మార్గాలను కూడా పరిశీలిస్తున్నట్టు వివరించారు. ముందు జాగ్రత్తగా ఇప్పటి నుంచి తాగునీటి గురించి దృష్టి సారించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ప్రతి రోజు సమస్యాత్మక ప్రాంతాల్లో పరిస్థితి ఏంటన్నది చూడాలన్నారు. మరోవైపు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఈ మూడు మండలాల పరిధిలో ఇంటింటికీ తాగునీరు అందించే పథకం గురించి ఆరా తీశారు. 340కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్రమైన ప్రణాళిక ఉండాలన్నారు. భవిష్యత్ లో ఈ ప్రాంతానికి తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది ఉన్నా.. అధికారులు స్పందించాలని ఆమె వివరించారు..

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

**స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయండి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 29 సూర్య న్యూస్** ఉపాధి అవకాశాలు కల్పించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద బ్యాంకులకు సిఫారసు చేసిన అర్జీలను జాప్యం చేయకుండా నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను



ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న భారీ, మధ్యతరహా పరిశ్రమల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**స్కిల్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను సాధించండి**

జిల్లాలో స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్ మేళాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గారి అధ్యక్ష తన జరిగిన జిల్లా స్కిల్ కమిటీ సభ్యులందరూ జిల్లాలో ఉన్న పారిశ్రామిక యూనిట్లలో ఇచ్చిన శిక్షణల గురించి అడిగి తెలుసు కున్నారు. స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలపై దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఎఫ్ఎస్ బ్రాంచ్ మేనేజర్, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.